teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151


# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

### సిబిఐ విచారణకు అనుమతినిపై ప్రత్యేక కోర్టును ఆశ్రయించిన కవిత

ప్రశ్నించే ముందు జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించింది కోర్టు

2



ములుగు | సంపుటి : 02 | సంచిక : 354 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 7 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ‘ 5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఈ నెల 24 పాఠశాలలలకు వేసవి సెలవులు


### జూన్ 12న పాఠశాలల పునః ప్రారంభం

### ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్

**2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 24 నుంచి జూన్ 11 వరకు అన్ని యాజమాన్య పాఠశాలలలకు వేసవి సెలవులు ప్రకటించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): తిరిగి జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే పదోతరగతి వార్షిక పరీక్షలు పూర్తయి మూల్యాంకనం కూడా జరుగుతోంది. ఇక 1-9 తరగతుల విద్యార్థులకు ఈనెల 6 నుంచి 18 వరకు వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు. 19 నుంచి 21 లోపు ఆయా పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. చివరి రోజు ప్రొగ్రెస్ కార్డులు విద్యార్థులకు అందజేస్తారు.






## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ “న్యాయ్ పత్ర-2024” మేనిఫెస్టో విడుదల



- వివిధ వర్గాల సంక్షేమాన్ని ధ్యేయంతో ఐదు న్యాయాల ప్రకటన
- ఒక్కో న్యాయం కింద ఐదు గ్యారంటీలతో మొత్తం 25 గ్యారంటీలు
- రిజర్వేషన్లపై 50% పరిమితి తొలగింపు

**సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు ముందు వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీలతో కూడిన ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో)ను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. యువతకు ఉ ద్యోగాల కల్పన, నిమ్నవర్గాల సంక్షేమం, సంపద సృష్టి వంటి కీలక హామీలను ప్రకటించింది. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ఆపన్న హస్తం అందిస్తామని వాగ్దానం చేసింది.**

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, అగ్నిపథ్ పథకం రద్దు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి ఎత్తివేత, దేశవ్యాప్తంగా కుల గణన వంటి అంశాలను మేనిఫెస్టోలో చేర్చింది. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ చిదంబరం, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ‘న్యాయ్ పత్ర-2024’ పేరిట

మిగతా 2 లో

## ఇందిరమ్మ ఇల్లు పథకంతో నెరవేరనున్న సోతిల్లు కళ

- హడ్కోతో తెలంగాణ సర్కార్ కు కుదిరిన రుణ ఒప్పందం
- తొలిదశలో రూ.850 కోట్లు విడుదల చేసేందుకు నిర్ణయం
- లోక్ సభ ఎన్నికల అనంతరం అధికార ప్రకటనకు అవకాశం

వివరాలు 2 లో..





## జైలుకైనా పోతా.. కానీ పార్టీని మారే ప్రసక్తే లేదు

- కాంగ్రెస్ ప్రభుత్వం నాపై కుట్రలు చేస్తుంది
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నాకు ఎలాంటి సంబంధం లేదు
- రైతు దీక్షలో ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు

పాలకుర్తి, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): పాలకుర్తి రైతు దీక్ష కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై కుట్రలు చేస్తుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను ఇరికించి జైలుకు పంపే ప్రయత్నం చేస్తున్నారు. తాను జైలుకు పోతే పోతా కానీ పార్టీని మారే ప్రసక్తే లేదని ఎర్రబెల్లి తేల్చిచెప్పారు. హామీల అమలు అడిగితే కేసులతో భయపెడుతున్నారని మండిపడ్డారు గతంలో రైతుల కోసం మూడు సార్లు పోలీసులతో దెబ్బలు తిన్నాను. జైలుకు పోయాను అని ఆయన గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనకు ఎలాంటి

మిగతా 2 లో

## తాము చేస్తే నీతి.. వేరే వాళ్లు చేస్తే బూతు

- కేటీఆర్ వ్యాఖ్యలకు సోషల్ మీడియాలో నెటిజన్ల కౌంటర్
- విమర్శించేటప్పుడు తాము ఏం చేశామో గుర్తుంచుకోవాలంటూ సూచనలు




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచ్ చూడటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు కౌంటర్ ఇస్తున్నారు. రైతు దీక్షలో భాగంగా కేటీఆర్ మాట్లాడుతూ మనం రైతుల కోసం కొట్లాడుతుంటే ముఖ్యమంత్రి క్రికెట్ మ్యాచ్ చూస్తున్నాడని, 70 ఏండ్ల కేసీఆర్ రైతుల కోసం ఎండలో తిరుగుతూ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంటే అసలు పని చేయాల్సిన ముఖ్యమంత్రి ఏమో మ్యాచ్ చూస్తున్నాడని అన్నారు. దీనికి నెటిజన్లు స్పందిస్తూ గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఓ హీరోయిన్ తో క్రికెట్ చూస్తున్న ఫోటోను

మిగతా 2 లో

## అంబేద్కర్ అభయహస్తం పేరిట రూ.12 లక్షల ఆర్థిక సహాయం

- ప్రత్యేకంగా బడ్జెట్ తో అమలుకు అవకాశం
- కలెక్టర్లు, ఇన్చార్జి మంత్రులకే అర్హుల ఎంపికకు అధికారం
- గత ప్రభుత్వంలో 38 వేల మందికి దళిత బంధు లబ్ది




2



## చేనేత కార్మికులపై మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

- ప్రతి చేనేత కార్మికుల దగ్గర టేస్కో ద్వారా కొనుగోలు చేస్తాం
- కేసీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): మాజీ సీఎం కేసీఆర్ పంట పొలాలు సందర్శనపై శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. అక్కడ ఎండిపోయిన పంటలను పరిశీలించిన అనంతరం సిరిసిల్లలో కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మళ్లీ చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు వచ్చాయని

మిగతా 2 లో

# ఇందిరమ్మ ఇల్లు పథకంతో నెరవేరనున్న సొంతిల్లు కళ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): చాలా మందికి పేదలకు సొంత ఇళ్లు లేక అనేక ఇబ్బందులకు గురవుతుంటారు. ఈక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు కోసం అనేక పథకాలను తీసుకొస్తున్నాయి. అలానే ఇళ్లను సైతం పేదల ప్రజలకు అందిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కూడా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పేద ప్రజలు రేవంత్సర్కార్ శుభవార్త చెప్పింది. మరి ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది. తెలంగాణలో ఇళ్లులేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం ఇస్తామని గతంలో రేవంత్ సర్కార్ ప్రకటించింది. ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ లో భాగంగా ఖాళీ స్థలాల్లో పేదల ఇళ్ల నిర్మాణానికి సాయం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించింది. అలానే ఇళ్ల స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఆర్థిక సాయం కూడా అందిస్తామని తెలిపింది. ఇలా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 గృహాల చొప్పున ప్రతి ఏడా 4.50 లక్షల ఇళ్లు నిర్మించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకుంది. అలానే రాష్ట్ర రిజర్వు కోటా కింద మరో 33,500 ఇళ్లను కేటాయించింది. తొలి ఏడాది ఇళ్ల నిర్మాణం కోసం రూ. 7,740 కోట్లు ఖర్చు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఇలా ఇళ్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇళ్ల నిర్మాణాలకు తొలిదశలో రూ.3వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం హామీతో రాష్ట్ర గృహనిర్మాణ సంస్థకు రుణం ఇచ్చేందుకు హడ్కో పచ్చ జెండా ఊపిన సంగతి తెలిసిందే. గత నెలలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్రప్రభుత్వం సూత్రప్రాయంగా ప్రారంభించగా లోక్ సభ ఎన్నికలు ముగిసిన అనంతరం అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించింది. ఇదే సమయంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు కూడా తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా హడ్కో నుంచి రుణం తీసుకోవాలని నిర్ణయించి ప్రతిపాదనలను పంపింది. ఇక ఆర్థిక సాయం అందించే విషయంలో కొన్ని కీలక విషయాలను పేర్కొంది. పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇళ్లకు సెంట్రల్ గవర్నమెంట్ రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది. ఆ మొత్తాన్ని సమీకరించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు కోసం సుమారు రూ.5000 కోట్ల రుణం కోసం ప్రతిపాదనలు పంపగా రూ.3000కోట్ల రుణం మంజూరు చేసేందుకు హడ్కో ఒప్పుకుంది. ఈనేపథ్యంలో తొలిదశలో రూ.850 కోట్లు విడుదల చేసేందుకు నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈనేపథ్యంలో గతంలో ప్రకటించినట్లు ఇళ్ల కట్టుకునే వారికి రూ.5 లక్ష ఆర్థిక సాయం రేవంత్ సర్కార్ చేయనున్నట్లు తెలుస్తోంది.

## జైలుకైనా పోతా.. కానీ పార్టీని మారే ప్రసక్తే లేదు

### మొదటి పేజీ తరువాయి

సంబంధం లేదు. పదవుల కోసం పార్టీలు మారిన వ్యక్తి నాలుగు సార్లు చిత్తుచిత్తుగా ఓడిన కడియం శ్రీహరి తనపై విమర్శలు చేయడం సరికాదు. తన 40 ఏండ్ల రాజకీయ అనుభవంతో చెబుతున్నా.. కడియం కావ్య చిత్తుచిత్తుగా ఓడబోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచన చేస్తున్నామని ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.

## తాము చేస్తే నీతి.. వేరే వాళ్లు చేస్తే బూతు

### మొదటి పేజీ తరువాయి

నెట్టింట షేర్ చేసి, గతంలో మీరు చేసిన పని ఏంటని ప్రశ్నిస్తున్నారు. వేరే వాళ్లని విమర్శించేటప్పుడు తాము ఏం చేశామో గుర్తు పెట్టుకుంటే మంచిదని సూచనలు చేస్తున్నారు. అంతేగాక కేటీఆర్ తాము చేస్తే నీతి, వేరే వాళ్లు చేస్తే బూతు అన్నట్లు మాట్లాడుతున్నారని, అధికారంలో ఉన్నప్పుడు మీరు కూడా రైతులను పట్టించుకోలేదని, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని పలు రకాల కామెంట్లు పెడుతున్నారు.

## చేనేత కార్మికులపై మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

### మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చేనేత కార్మికుల ఉపాధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ తోఫా పెట్టి వాళ్లను ఆదుకున్నామని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. చేనేత కార్మికులపై మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి చేనేత కార్మికుల దగ్గర టేస్కో ద్వారా కొనుగోలు చేయాలని మా ప్రభుత్వం చెప్పింది. ప్రతి వస్త్రం చేనేత నుంచే కొనుగోలు చేసేలా చూస్తున్నాం. సిరిసిల్ల చేనేత కార్మికులకు ఉన్న బకాయిలు మీ ప్రభుత్వం చేసింది కాదా అని ప్రశ్నించారు. కుక్కల కొడుకుల్లారా, లత్కోర్ అని ఎవరిని అంటున్నావ్, అక్కడ ఉన్న ఇద్దరు ఎస్సీ ఎమ్మెల్యేలు, బీసీ ఎమ్మెల్యేను అంటున్నావ ఒళ్లు నాలుక దగ్గర పెట్టుకొని మాట్లాడు అని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిబిఐ విచారణకు అనుమతినిపై ప్రత్యేక కోర్టును ఆశ్రయించిన కవిత

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో %జదీ×% విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు %జదీ×%కి అనుమతిస్తూ ఏప్రిల్ 5వ తేదీ శుక్రవారం ఢిల్లీ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులిచ్చింది. ఈ క్రమంలో శనివారం రౌస్ అవెన్యూ కోర్టులో కవిత తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి ఉత్తర్వులను ప్రస్తావించారు. సీబీఐ దరఖాస్తును తమకు అందించలేదన్నారు కవిత తరపు న్యాయవాది. సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోర్టుకు కవిత తరపు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. కవిత పిటిషన్ పై ఎప్పుడు విచారణ జరుపుతామో ఇవాళ చెప్పాలన్నారు. అయితే రిప్లే పిటిషన్ దాఖలుకు సీబీఐ తరపున న్యాయవాది టైమ్ కోరారు. దీంతో ఏప్రిల్ 10న మధ్యాహ్నం 12 గంటలకు వాదనలు విననున్నట్లు కోర్టు తెలిపింది. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగించాలని కవిత తరపు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అయితే వాదనలు విన్నాకే ఆదేశాలు ఇస్తామని చెప్పారు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి అనుమతిచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు. ప్రస్తుతం కవిత జ్యుడీషియల్ కస్టడీపై తీహార్ జైలులో ఉన్నారు. జైలులోనే ఆమెను ప్రశ్నించనున్నారు సీబీఐ అధికారులు. ప్రశ్నించే ఒకరోజు ముందు జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించింది కోర్టు. ఒక లేడీ కానిస్టేబుల్ సమక్షంలో కవితను ప్రశ్నించవచ్చని సూచించింది. జైలులోకి ల్యాప్ టాప్, స్టేషనరీ తీసుకువెళ్ళేందుకు సీబీఐకి పర్మిషన్ ఇచ్చింది కోర్టు. దీంతో ఆమె కోర్టుకు వెళ్లారు.

## ఎంపీ టికెట్ కేటాయింపులో మాదిగ వర్గానికి "కాంగ్రెస్" అన్యాయం

**కష్టపడ్డ వారికి కాకుండా వలస వచ్చిన వారికి ప్రాధాన్యం**

**వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థిని మార్చకపోతే మాదిగజాతి చేతిలో ఓటమే**

**హెచ్చరించిన బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుల క్రాంతి కుమార్**



హన్మకొండ, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): శనివారం హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అరికెల్ల దేవయ్య, నాయకులు, మారపల్లి క్రాంతి కుమార్, బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ వర్గానికి చెందిన అభ్యర్థికి కాకుండా తక్కువ జనాభా కలిగిన ఉప కులానికి ఎంపీ టికెట్ ని కేటాయించడం మాదిగ జాతిని అవమానపరిచినట్లే అని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి క్రమశిక్షణతో పని చేస్తూ తన ఉన్నతమైన పదవిని సైతం పక్కనపెట్టి ప్రజలకు సేవ చేయాలనే అంకితభావంతో ఉన్నటువంటి దొమ్మటి సాంబయ్య మాదిగను కాదని రాజకీయ భవిష్యత్తు కోసం వారి స్వప్రయోజనాల కోసం రోజుకో పార్టీ మారే అటువంటి, మరియు ప్రజల పట్ల స్పష్టమైన అవగాహన లేని కడియం కావ్య కు ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని మాదిగ జాతి పూర్తిగా వ్యతిరేకిస్తుంది. కాబట్టి వరంగల్ ఎంపీ టికెట్ కేటాయింపు విషయంపై కాంగ్రెస్ పార్టీ పునరాలోచించి దశాబ్దాల కాలం పాటు పార్టీకి సేవ చేసే, మరియు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే దొమ్మటి సాంబయ్యకు టికెట్ కేటాయిస్తే మాదిగ జాతి ఆయనకు అండగా ఉంటుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మారపెల్లి సుధాకర్ (డాన్) పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

45 పేజీల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా వివిధ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఐదు న్యాయాలను ప్రకటించారు. ఒక్కో న్యాయం కింద ఐదు గ్యారంటీల చొప్పున మొత్తం 25 గ్యారంటీలు ఇచ్చారు.

**ఐదు న్యాయాలు ఏమిటంటే**

- నారీ న్యాయ్
- మహాలక్ష్మి పథకం కింద దేశవ్యాప్తంగా పేద కుటుంబాల్లోని మహిళకు ఏడాదికి రూ.లక్ష నగదు బదిలీ
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు
- ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు రెట్టింపు వేతనం
- మహిళ హక్కుల రక్షణ కోసం ప్రత్యేకంగా మైత్రి అధికారి నియామకం
- మహిళా ఉద్యోగుల కోసం సావిత్రిబాయి పూలే పేరుతో వసతి గృహాలు

**కిసాన్ న్యాయ్**

- స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు కనీస గిట్టుబాటు ధర(ఎంఎస్పీ)కు చట్టబద్ధత
- రుణమాఫీ కమిషన్ ఏర్పాటు
- పంట నష్టపోయిన 30 రోజుల్లో బీమా పరిహారం చెల్లింపు
- రైతులు లబ్ధి పొందేలా ఎగుమతి, దిగుమతి విధానం
- వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ మినహాయింపు

**యువ న్యాయ్**

- కేంద్ర ప్రభుత్వంలో వివిధ శాఖల్లో 30 లక్షల ఉద్యోగాల భర్తీ
- యువత కోసం 'అప్రెంటీస్‌షిప్ హక్కు చట్టం'. డిప్లొమా చదివినవారికి లేదా 25 ఏళ్లలోపు ఉన్న గ్రాడ్యుయేట్‌కు ఏడాదిపాటు అప్రెంటీస్ చేసే అవకాశం. వారికి సంవత్సరానికి రూ.లక్ష సాయం.
- ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కఠిన చట్టం
- గిగ్ వర్కర్ల సామాజిక భద్రతకు చర్యలు
- స్టార్టప్ కంపెనీలు ప్రారంభించే యువత కోసం రూ.5,000 కోట్ల నిధి

**శ్రామిక్ న్యాయ్**

- కార్మికుల కోసం ఆరోగ్య హక్కు చట్టం
- కనీస వేతనం రోజుకు రూ.400 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సైతం వర్తింపు
- పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీ పథకం అమలు
- అసంఘటిత రంగాల్లోని కార్మికులకు జీవిత బీమా, ప్రమాద బీమా వర్తింపు
- ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగాల నియామకాలు రద్దు

**హిస్సేదారీ న్యాయ్**

- అధికారంలోకి రాగానే సామాజిక, ఆర్థిక కుల గణన
- ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ల విషయంలో 50 శాతం సీలింగ్(పరిమితి) తొలగింపు
- ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు
- జల్, జంగల్, జమీన్‌పై చట్టబద్ధమైన హక్కులు
- గిరిజనులు అధికంగా ఉన్న ప్రాంతాలకు షెడ్యూల్డ్ ఏరియాలుగా గుర్తింపు

**న్యాయ్ పత్రలోని కీలక హామీలు**

- సీనియర్ సిటిజన్లు, వితంతువులకు నెలకు రూ.1,000 చొప్పున పెన్షన్
- రైల్వే ప్రయాణాల్లో వృద్ధులకు రాయితీ
- 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' ఆలోచనకు చెల్లుచీటి
- పదో షెడ్యూల్ సవరణ. పార్టీ ఫిరాయించిన నేతల లోక్‌సభ, అసెంబ్లీ సభ్యత్వాలు రద్దు
- సైన్యంలో నియామకాలకు ఉద్దేశించిన అగ్నిపథ్ పథకం రద్దు
- అన్ని కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు (ఈడబ్ల్యూఎస్) విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం కోటా అమలు.
- జమ్మూకశ్మీర్‌కు, పుదుచ్చేరికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా
- ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా

**ఎన్నికల తర్వాత ప్రధాని అభ్యర్థి: రాహుల్**

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అధికార ఎన్డీయేకు పరాభవం తప్పదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. 2004లో 'భారత్ వెలిగిపోతోంది' అంటూ ఎన్నికలకు వెళ్లిన ఎన్డీయే బోల్తా పడిందని, ఈసారి కూడా అదే పునరావృతం కాబోతోందని జోస్యం చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం ఖాయమని అన్నారు.

ఎన్నికల్లో నెగ్గిన తర్వాత తమ ప్రధానమంత్రి అభ్యర్థిని ఉమ్మడిగా నిర్ణయిస్తామని తెలిపారు. తమ పార్టీ మేనిఫెస్టోను ప్రజలే రూపొందించారని, ఇందులో అక్షరాలను మాత్రమే తాము ముద్రించామని వివరించారు. 99 శాతం మంది ప్రజలు కోరుకున్న అంశాలు మేనిఫెస్టోలో ఉన్నాయని తెలిపారు. అదానీ లాంటి కేవలం ఒకటి, రెండు శాతం మంది బడాబాబులు కోరుకున్న అంశాలు బీజేపీ మేనిఫెస్టోలో ఉంటాయని ఎద్దేవా చేశారు.

# అంబేద్కర్ అభయహస్తం పేరిట రూ.12 లక్షల ఆర్థిక సహాయం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్ ): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల వేళ ప్రకటించిన మ్యానిపెస్టోలో భాగంగా రెండో డిక్లరేషన్ కింద అంబేద్కర్ అభయహస్తం పేరిట ఎస్సీ, ఎస్టీలకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని పీసీసీ ధ్యక్షులు, ప్రస్తుత సీఎం రేవంత్రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో కొన్ని పథకాల్ని అమలు చేశారు. అలాగే దళిత, గిరిజనుల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయహస్తం పేరిట కొత్త పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్రంలో అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేయనున్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వం దళితుల్ని ఆకర్షించేందుకు దళిత బంధు పేరిట రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించిన విషయం తెలిసిందే. సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 63,60,158 మంది ఎస్సీలు, 36,02,288 మంది గిరిజనులున్నారు. రాష్ట్ర జనాభాలో 17.50 శాతం ఎస్సీలు, 9.91 శాతం ఎస్టీలు మొత్తం కలిపి 27.41 శాతం ఉన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో దళితులు, గిరిజనుల సంక్షేమం కోసం పెద్దపీట వేసిందని చెప్పాలి. అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయహస్తం పేరిట ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటిం చింది. అన్ని రకాల కాంట్రాక్టుల్లోనూ ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, పారిశ్రామిక వేత్తలకు ఇచ్చే ప్రోత్సాహకాలను ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకూ వర్తింపచేస్తామని రేవంత్రెడ్డి తన రెండో డిక్లరేషన్లో ప్రకటించారు.

**అంబేద్కర్ అభయహస్తం**

దళిత బంధు స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకం పేరును ఎన్నికల ముందే ప్రకటించారు. కాగా, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కొత్త పథకాలకు బ్రేక్ పడింది. కోడ్ ముగిసిన వెంటనే ఎస్సీ, ఎస్టీల కోసం అంబేద్కర్ అభయహస్తం పథకానికి శ్రీకారం చుట్టే అవకాశముంది. ఇప్పటికే పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. పథకాన్ని ఏ విధంగా అమలు చేయాలనే విషయంలోనూ ఒక అంచనాకు వచ్చినట్టు చెబుతున్నారు. కోడ్ ముగియగానే అన్ని పార్టీల ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. అధికారిక ప్రకటన ఇవ్వడంతో పాటు పూర్తి స్థాయి బడ్జెట్ను కూడా కేటాయిం చాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కో కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయాన్ని బ్యాంకు లింకేజీ, ఇతర ష్యూరిటీ ల్లేకుండా నేరుగా లబ్దిదారునికే అందించే అవకాశముంది. వంద శాతం సబ్సిడీ వర్తిస్తుంది. లబ్దిదారుల ఎంపిక, పథకం అమలు, యూనిట్ల గ్రౌండింగ్కు సంబంధించిన మార్గదర్శకాల్ని తయారు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పథకాన్ని అమలు చేస్తారు. జిల్లా ఇన్చార్జి మంత్రుల్ని సైతం అంబేద్కర్ అభయహస్తం పథకం అమల్లో భాగస్వాముల్ని చేసే అవకాశముందంటున్నారు.

**దళిత బంధు లోపాలు పునరావృతం కాకుండా జాగ్రతలు**

గత ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకంలో దొర్లిన లోపాలు పునరావృతం కాకుండా కాంగ్రెస్ జాగ్రత్తలు తీసుకుంటుంది. 2021 ఆగస్టు 16న దళిత బంధు పథకాన్ని ప్రారంభించి తొలి దశలో నియోజక వర్గానికి 100 కుటుంబాలకు దళితబంధు ఇచ్చారు. రెండో దశలో అసెంబ్లీ ఎన్నికల ముందు నియోజకవర్గానికి 1100 మంది చొప్పున లబ్దిదారుల్ని ఎంపిక చేశారు. కోడ్ రావడంలో ఆగిపోయింది. హుజూరాబాద్ ఉప ఎన్నికల వేళ పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని నియోజకవర్గంలోని మొత్తం 20,929 దళిత కుటుంబాలకు దళిత బంధు కింద రూ.10 లక్షల చొప్పున ఇచ్చారు. ఎన్నికల కోసం తప్ప సదుద్దేశంతో పథకాన్ని అమలు చేయలేదన్న అపవాదు వచ్చింది. లబ్దిదారుల ఎంపికలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఫైనల్ చేసిన లిస్టను కలెక్టర్లు ఆమోదించారు. యూనిట్ల ఎంపిక సరిగ్గాలేక మధ్యలోనే ఇచ్చిన యూనిట్లను అమ్ముకు న్నారన్న ఫిర్యాదులొచ్చాయి. అనర్హులైన లబ్దిదారులకిచ్చి వారి నుంచి రెండు, మూడు లక్షలు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, వాళ్ల అనుచరులు వసూలు చేశారని వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని అప్పటి సీఎం కేసీఆర్ ప్రకటిం చారు. కొంతమంది ఎమ్మెల్యేలు హెచ్చరించినట్టు మీడియాలో వార్తలూ వచ్చాయి. దాంతో అభయహస్తం పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఒక కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం ఇవ్వడం ద్వారా ఉపాధి పొందుతూ మరింత అభివృద్ధి చెందే విధంగా మానిటరింగ్ చేయాలని, భావిస్తోంది. నిరుపేదలకే ప్రాధాన్యత ఇస్తారని అంటున్నారు.

**ఎస్సీ, ఎస్టీల్లో ఆశలు**

ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సాంస్కృతికంగా వెనుకబడిన దళిత, గిరిజనుల సంక్షేమానికి పాటు పడతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీలు కోరుతున్నారు. ఇందిరాగాంధీ గరిబీ హటావో అన్న నినాదం మొదలు ఇప్పటివరకు అనేక ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెబుతూ వచ్చాయి. కానీ ఇప్పటికీ వారు అభివృద్ధికి నోచుకోలేదు. ప్రయివేటీకరణ ఫలితంగా రిజర్వేషన్లు దెబ్బతిని ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేకుండా పోయాయి.

## ఈసీ అనుమతితో ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలి

*PRTU తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్*



మహబూబాబాద్, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని PRTU తెలంగాణ యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో PRTU తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలను పరిష్కరిస్తూ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలని,ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన విధంగా CPS అంశంను రద్దు చేసి,ఉద్యోగుల పాలిట శాపంగా మారిన 317 GO ను రద్దు చేయాలని,ఎలక్షన్ కమిషన్ అనుమతితో ఎండాకాలంలో ఉద్యోగుల బదిలీలను చేపట్టాలని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు వల్లబోజు సుధాకర్ మాట్లాడుతూ మెడికల్ బిల్లులు, పెండింగ్ DA లు విడుదల చేయాలని, స్పౌజ్ సమస్యల్ని పరిష్కారం చేసి,SSA ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలని, కస్తూరిభా, మోడల్ స్కూల్ ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వళ్ళబోజు సుధాకర్, రాష్ట్ర నాయకులు రాంజీ, రాజమౌళి, ప్రవీణ్, సాదిక్ లతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని పిలుపునిచ్చిన మంద కృష్ణ

***ఎంపీ టికెట్ల కేటాయింపులో పార్టీలు మాదిగలను మోసం చేశాయని ఫైర్***




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల వేళ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగలకు కీలక పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలు ఎవరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని సూచించారు. ఎంపీ టికెట్ల కేటాయింపులో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలను మోసం చేశాయని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి సర్కార్‌లో మాదిగలకు అన్యాయం జరిగిందని అన్నారు. బీజేపీ మాత్రం రెండు సెగ్మెంట్లలో మాదిగలకు ఎంపీ టికెట్ ఇచ్చిందని చెప్పారు. ప్రధాని మోడీతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని స్పష్టం చేశారు. కాగా, రాష్ట్రంలోని మూడు ఎస్సీ రిజర్వ్‌డు స్థానాల్లో కాంగ్రెస్ మాదిగలకు ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వలేదు. మూడు చోట్ల ఎస్సీ మాల అభ్యర్థులకు ఎంపీ టికెట్ల కేటాయించింది. దీంతో కాంగ్రెస్ పార్టీపై మాదిగలు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. మాలల కంటే ఎక్కువ జనాభా ఉన్న మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా.. మూడు ఎంపీ టికెట్లు మాలలకే ఇవ్వడంపై మండిపడుతున్నారు. కాగా, ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలైన నాగర్ కర్నూల్ మల్లురవి, వరంగల్ కడియం కావ్య, పెద్దపల్లి టికెట్ గడ్డం వంశీకి కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

## కేసీఆర్ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి, టీబీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ఫైర్

**కేసీఆర్ కామెంట్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్**

**బీఆర్ఎస్ కి డిపాజిట్లు వస్తాయో రావో చూసుకోండని ఎద్దేవా**

**అసెంబ్లీ ఎన్నికల్లో వాత పెట్టినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదంటూ వాఖ్యలు**



హైదరాబాద్, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణలో బీజేపీకి ముక్కు, మొఖం ఉందా, అసలు అది ఒక పార్టీనా అని ఎద్దేవా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేసీఆర్ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి స్పందించారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ కామెంట్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ ఎక్కడ ఉందన్న కేసీఆర్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తామన్నారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ సీట్లు వస్తాయని ధీమా వక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు వస్తాయో రావో చూసుకోండని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టినా కేసీఆర్‌కు ఇంకా బుద్ధి రాలేదని ఫైర్ అయ్యారు. కేంద్రంలో బీజేపీ మూడవ సారి అధికారంలోకి వస్తుందని మోడీ మరోసారి ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## జీవనశైలే ఆరోగ్యానికి కీలకం

మనిషి ఆరోగ్యంతోనే కుటుంబ, దేశ ఆర్థికారోగ్యం ముడిపడి ఉన్నది. ఆధునిక ప్రపంచంలో మనిషి ఆరోగ్యం కన్నా డబ్బుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. డబ్బు యావలో ఆరోగ్యాన్ని ఫణంగా పెడుతున్నారు. ఆరోగ్యాన్ని మించిన సంపద లేదనే నానుడిని ఎవరూ గుర్తించడం లేదు. కోవిడ్ తర్వాత మనుషుల ఆలోచన, ప్రవృత్తిలో కొంత మార్పు వచ్చినా మళ్ళీ పరిస్థితి మొదటికి వచ్చింది. ఉరుకుల పరుగుల జీవితం, తోటి వారి సంపదతో నిత్యం బేరీజు లాంటి అంశాలు మనిషి జీవన శైలిని కల్లోలంగా మారుస్తున్నాయి. ఒత్తిడి, అలసట, అసూయతో కూడిన మారని జీవన శైలి సకల అనర్థాలకు దారి తీస్తున్నది. ఏ క్షణాన ఎవరి ప్రాణం పోతుందో తెలియని అనిశ్చిత పరిస్థితిలో మనుషులు జీవిస్తున్నారు. మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్, స్థూలకాయం, బ్రెయిన్ స్ట్రోక్ లాంటి అనేకానేక ప్రాణాంతక వ్యాధులకు దారి తప్పిన జీవన శైలే మూల కారణమని అనేక ఆరోగ్య నివేదికలు ఎప్పటికప్పుడు ప్రమాద ఘంటికలను మోగిస్తున్నా జీవన శైలిలో మార్పు కనిపించడం లేదు. బ్యాక్టీరియా లేదా వైరస్‌తోనే జబ్బులు వస్తాయనుకుంటే పొరపాటు. మనం తినే తిండి, దాని పరిమాణం, అది తీసుకునే సమయం, దానిలో వాడిన ఉప్పు, కారం, ఫైబర్, ప్రొటీన్ లాంటివన్నీ జీవన శైలి వ్యాధులకు దారి తీస్తున్నాయి. ఇదే కాకుండా ధూమపానం, మద్యపానం, డ్రగ్స్, మితిమీరిన కామవాంఛ లాంటివి కూడా జీవన శైలి తోవలోకి వస్తాయి. తినే తిండే కాకుండా నిద్రించే సమయం కూడా జీవన విధానాన్ని తెలియజేయడమే కాకుండా సకల అనారోగ్యాలకు అవే దారి తీస్తున్నాయి. 'చికిత్స కన్నా నివారణ మేలు' అనే నానుడి అందరికీ తెలిసిన విషయమే అయినా ఆచరించే వారు కరువు కావడం వల్లనే ప్రాణాంతక వ్యాధులు విజృంభిస్తున్నాయి. క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ లాంటి జబ్బులకు భారత దేశం అగ్ర స్థానంలో ఉందనే నివేదికలు కూడా మన జీవన శైలి ఎంత కల్లోలభరితంగా మారిందో తెలియజెపుతున్నది. జీవన శైలిలో విప్లవాత్మక మార్పులు రావాలని సామాజిక వేత్తలు, ఆరోగ్య నిపుణులు ఎన్ని రకాలుగా తెలియజెపుతున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా ఆసుపత్రుల పాలై తమ కష్టార్జితంలో సింహ భాగం జబ్బులకే ఖర్చు పెడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నా ప్రజల్లో మార్పు కనిపించడం లేదు. ప్రభుత్వం లేదా పాలకుల్లో కూడా జీవన శైలి ఒక ప్రధాన అంశమనే అవగాహన లోపిస్తున్నది. పాలకులు ఈ విషయంలో ప్రజలకు మార్గదర్శకంగా ఉండాలి. జీవన శైలి విషయంలో ప్రజల్లో మార్పు తేవడంతో పాటు దానికి దారి తీస్తున్న కారణాల విషయంలో పాలనా విధానాల్లో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడింది. ముఖ్యంగా డ్రగ్స్, ఆల్కహాల్, ధూమపానాన్ని కఠినంగా నియంత్రించడానికి బదులు పాలకులు వాటినే ప్రభుత్వానికి, తమకు ఆదాయ వనరుగా మలుచుకోవడాన్ని మించిన విషాదం మరొకటి లేదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విషయంలో వ్యాధి నిర్ధారణ అత్యంత కీలకమైనది. రోగానికి ముందే అది ముదరక ముందే వచ్చే రోగాన్ని నిర్ధారించే వ్యాధి పరీక్షలను ఖరీదు కాకుండా పాలకులు నివారించాలి. ఈ పరీక్షల ఖర్చును ప్రజలకు అందుబాటులో ఉంచాలి. లేకుంటే ప్రజలకు వ్యాధి నిర్ధారణకు ముందుకు రాకుండా చావుకు దగ్గరవుతున్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రధానమని పాలకులు గుర్తించకపోతే ప్రాణాంతక వ్యాధులు కుటుంబాలనే కాకుండా ఆర్థిక వ్యవస్థను కూడా ధ్వంసం చేస్తాయని తెలుసుకోవాలి. పిల్లల నుంచి వృద్ధుల దాకా ఆరోగ్యంపై, జీవన శైలిపై అవగాహన శిబిరాలు నిర్వహించాలి.

అవసరమైతే జీవన శైలిని కూడా పాఠ్యాంశంగా రూపొందించాలి. ఆరోగ్య, అనారోగ్య ఆహారమేదో తెలియజెప్పాలి. ఈ విషయంలో ఇటీవల కాలంలో చెప్పుకోవాల్సి వస్తే కర్నాటక ప్రభుత్వం ఒక ఆదర్శనీయ నిర్ణయం తీసుకున్నది. ఆ రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సర్‌కు కారణమయ్యే ముడి పదార్థాలు వాడిన పీచు మిఠాయి, మంచూరియాలపై నిషేధం విధించింది. వీటిని తరచుగా తినేవారు క్యాన్సర్ బారిన పడుతున్నారనే నివేదికలు రాగానే ప్రభుత్వం ఆ ఆహారంపై నిషేధం ప్రకటించడం హర్షనీయం. కేంద్రమూ, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకోకుంటే ప్రజారోగ్యం బాగుపడదు. ప్రభుత్వాలు ఆదాయం కోసం దురలవాట్లను ప్రోత్సహించకూడదు. అవసరమైతే చక్కటి జీవన శైలిని అవలంబించే వారికి ప్రోత్సాహకాలు ఇచ్చి ఆరోగ్య సమాజం నిర్మాణమయ్యేలా చర్యలు తీసుకోవాలి. ప్రజలు కూడా సకల దురలవాట్లకు దూరంగా ఉండి శారీరక శ్రమను పెంచితే తప్ప జీవన శైలి బాగుపడదు.

# తెర వెనుక ఏమి జరుగుతుందో తెలుసుకోవాలి నేటి యువత

### రిటైర్డ్ హై కోర్ట్ జడ్జ్ జస్టిస్ శ్రీ బి. చంద్ర కుమార్

హన్మకొండ కేయు, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్)::తెర వెనుక ఏమి జరుగుతుందో తెలుసుకోవాలి నేటి యువత అని రిటైర్డ్ హై కోర్ట్ జడ్జ్ జస్టిస్ బి. చంద్ర కుమార్ అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో భారతమాజి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 5 వ తేది ఉదయం, విశ్వవిద్యాలయ %బాజ/రా% సెల్ సంచాలకులు డాక్టర్ టి.రాజమణి అద్యక్షతన ఏర్పాటు చేసిన జయంతి సంబరాలలో కాంటెంపరరీ ఇష్యూస్ అఫ్ ఇండియన్ సొసైటీ (CONTEMPORARY ISSUES OF INDIAN SOCIETY)" అనే అంశం పై కీలక ఉపన్యాసం చేసి మాట్లాడారు, భారత దేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలల్లో నిరుద్యోగం పెరిగింది అని, ముఖ్యంగా గ్రామీణ యువత చదువు మధ్యలోనే అపుతున్నారు అని, తద్వారా డ్రాప్ ఔట్ శాతం పెరిగింది అని, జీవన సౌకర్యాలకు, జీవన ప్రమాణాలకు,స్థూల దీశియ ఉత్పత్తి, తలసరి ఆదాయం, ఇతర లలో గణాంకాలకు పొంతన లేదు అని, మదించే విధానాలు, టూల్స్ కూడా సరిగా లేవు అని, ఇంకా చాల మొత్తం లో ప్రజలు పేదరికం, దారిద్ర్య రేఖనా దిగువును ఉన్నారు అని, సంక్షేమ పధకాలు కుడా అందట్లేదు అను అన్నారు. 80 లక్షల కోట్ల నల్లదనం ఉన్నది అని, దేశంలో కొద్ది మంది చేతిలో సంపంద కేంద్రీకృతం అయింది అని, రాజకీయ నాయకలు ప్రభుత్వాలు సమాజం పట్ల బాధ్యత మారుస్తున్నారు అని, వారి లక్ష్యం ఒక్కటే అని అది కుడా సంపద సంచితం అని అన్నారు. ప్రాజెక్ట్ లు అంచనాలు పెంచి ప్రజా సొమ్ము దోచుకుంటున్నారు అని, కేంద్ర ప్రభుత్వ, రాజ్యాంగ సంస్థలు కుడా సరిగా పని చేయట్లడు అని, ఫార్మ, లిక్కర్ లలో పెద్ద ఎత్తున దోచుకుంటున్నారు అని అన్నారు, కొన్ని చట్టాలు లోపభియిష్టంగా ఉన్నాయి అని, అవినీతి ప్రతి రంగంలో పెరిగింది




అని అన్నారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదం లో ఉంది అని వాపోయారు. ఎన్నికలు డబ్బు మాయం అయినవి, సామాన్యులు పోటీచేసే పరిస్థితి లో లేరు అని, అయినప్పటికీ భారతీయ ఓటర్ ప్రత్యమ్నాయలు చూస్తున్నారు అని, ప్రజాస్వామ్యంలో ఓటర్ రారాజు అని అన్నారు. రాజ్యాంగ బద్ధ సంస్థల్లో ఎంపిక సరిగా లేదు అన్నారు. విద్యావిధానం కుడా వివక్షకు గురి అవుతుంది అన్నారు. న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు అని అన్నారు. భారత దేశ ఎన్నికల పలితాలను ప్రపంచం పరిశీలిస్తున్నది అన్నారు. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, ఫులే దంపతుల త్యాగం వల్ల ఈ నాడు వివక్ష కు ఆవల బతుకుతున్నాం అని అన్నారు. విద్య ద్వారానే అబివృద్ధి అని అన్నారు. ముఖ్య అతిదిగా విచేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ తన ప్రసంగం లో గొప్ప మార్గదర్శి, సమత స్పూర్తి, బాబు జగజీవన్ రామ్ అని అన్నారు, ఆయన కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా, సెంట్రల్ పార్లమెంట్ బోర్డు మెంబెర్ గా ఒక మార్క్ చూపారు అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో యువత ముందు ఉండాలి అన్నారు. విద్య ద్వారానే ఏదైనా సాధ్యం అని అన్నారు. ప్రజాస్వామ్య మనుగడ చాల క్లిష్టంగా ఉంది అన్నారు. ప్రస్తుత యువత రాజకీయాల్లో రావాలి, దేశ ముఖ చిత్రాన్ని మార్చే శక్తి యువతకు ఉంది అని కొనియాడారు. అతిది రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ గొప్ప విలువలు ఉన్న నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని, ఇండో పాక్ యుద్ధంలో అయన చూపిన విధానం మరువలెనిధి అని, అటామిక్ రీసెర్చ్ సెంటర్ అబివృద్ధి అయన చొరవ అని అన్నారు. సభ అధ్యక్షురాలు డాక్టర్ తుమ్మల రాజమణి తన ప్రారంబ పలుకులలో బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర, అయన రాజకీయ అనుభవం, ఈశాన్య రాష్ట్రాల అబివృద్దిలో మౌలిక వసతుల కల్పన, అయన వ్యూహాలు వివరించారు, దేశంలో నిరుద్యోగం వల్ల యువత చెడు దారి పడుతుంది అని, ప్రజాస్వామ్య మనుగడ ప్రస్తుత కాంటెంపరరీ ప్రపంచం లో మారుతున్నా పరిస్థితులుకు అనుగుణంగా మారాలి అని అన్నారు. రాజ్యాంగ సవరణల ద్వార వస్తున్నా పరిణామాలు, ఈ మార్పులు, పరిణామాలు యువత గమనిస్తూ ఉండాలి అన్నారు, కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ లక్ష్మి స్వాగతం పలుకగా, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృద్వీ రాజు వల్లాల వందన సమర్పణ గావించారు. డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్ వసతి గృహాల సంయుక్త సంచాలకులు కీలక ఉపన్యాస కర్త కు సభకు పరిచయం చేసారు. సభికులు అడిగిన ప్రశ్నలు, సందేహాలను రిటైర్డ్ హై కోర్ట్ జడ్జ్ జస్టిస్ బి. చంద్ర కుమార్ నివృతి చేసారు. సభ ప్రారంభానికి ముందు దూరవిద్య ప్రాంగణంలోని బాబు జగ్జీవన్ రామ్, బాబా సాహెబ్ అంబేద్కర్, ఫులే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చెయాలి

### కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): శ్రీరామనవమి మహాపట్టాభిషేకం మహోత్సవాలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కేటాయించిన విధులను పక్కడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. శనివారం ఐ డి ఓ సి సమావేశమందిరంలో శ్రీరామనవమి, మహా పట్టాభిషేక కార్యక్రమాల నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనాల నియమావళి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, కళ్యాణ వేడుకల నిర్వహించు మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టారులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు చెప్పారు. భక్తులు ఒక సెక్టార్ నుంచి ఒక సెక్టార్ కు వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆమె చెప్పారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రతి సెక్టార్లో కూలర్లు ఏర్పాటు చేయాలని, భక్తుల వసతి (లాడ్జి) లను ఆన్లైన్ బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని, ఇప్పటి వరకు 1330 టికెట్లు విక్రయించి నట్లు చెప్పారు. మహోత్సవ విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. మహోరీత్సవాల రోజుల్లో మాంసం, మద్యం విక్రయాలను నిలిపి వేయించాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సెక్టార్లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓ కు సూచించారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించి, ప్రతి జోనుకు ఒక ఎంపీవో తో పాటు నలుగురు కార్యదర్శులు నియమించినట్లు ఆయన చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08743-232444 నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంచినీటి సరఫరాకు పట్టణంలో 200 మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది ఏఈలు, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ప్రతి సెక్టార్ కు మంచినీటి సరఫరాకు ఏఈలను నియమించాలని మిషన్ భగీరథ ఈ ఈ ని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు నివారణకు అగ్నిమాపక వాహనాలను, ఎస్టింగ్విష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచుకోవాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. భక్తులు వాహనాలు పార్కింగ్ కొరకు 5 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. పార్కింగ్ ప్రాంతాల్లోనే భక్తులు వాహనాలు నిలుపుదల చేయు విధానం చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట భారికేడింగ్ ఏర్పాటుతో పాటు నాటు పడవలను, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికలు బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచల భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులు అధికారులకు సూచించారు. వంతెనపై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య, సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, ఎర్పాట్లు పరిశీలించి విద్యుత్ అధికారులు దృవీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు.



చిన్నారులు తప్పిపోయిన సందర్భంలో గుర్తించడానికి వీలుగా జేబులో చిరునామాతో పాటు సెల్ ఫోన్ నెంబర్లను పెట్టాలని ఆయన భక్తులకు సూచించారు. హోరీటల్ యజమానులు ఆహార పదార్థాలకు నిర్ణీత ధరలను నిర్దేశించాలని, ధరల పట్టికలను ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. హోరీటల్లో రూములు ఖాళీలు, ఆక్రమణ పై ఎప్పటికప్పుడు పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం తలంబ్రాలు పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా 60 కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం విచ్చేసిన ప్రతి భక్తునికి తలంబ్రాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన దేవస్థానం అధికారులకు సూచించారు. భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన భద్రాచలం ఆర్డీవో ను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలు గోడ పత్రికను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్,ఐ టీ డి ఏ పి ఓ ప్రతిక్ జైన్,ఏఎస్పీ పరితోష్ పంకజ్,డి ఆర్ డి ఓ విద్యచందన,దేవస్థానం ఈవో రమాదేవి, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఆర్డిఓలు మధు, దామోదర్ రావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ సింగిల్ విండో ఆద్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

### – ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మండలం రైతుబంధు మాజీ అధ్యక్షుడు బక్షి హనుమాన్ రావు తెలిపారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో ఐకేపీ, సింగిల్ విండో ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మండలం రైతుబంధు మాజీ అధ్యక్షుడు బక్షి హనుమాన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయిచి నష్టపోవద్దన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి, మట్టి, తాలు లేకుండా కేంద్రాలకు తీసుకరావాలన్నారు.

## రైతు సేమస్యలపై బిఆర్ఎస్ పోరుబాట

### – నష్టపోయిన రైతులకు 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

ఆత్మకూర్, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పిలుపు మేరకు మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాను సారం శనివారం రోజు వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలు రైతులకు వెంటనే భరోసా ఇవ్వాలని, రైతులకు డిసెంబర్ 9న 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాటను, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం, వరి ధాన్యం క్వింటాల్కు మద్దతు ద్వారా 500 మీద ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక అమరచింత



కార్యాలయంలో స్థానిక తహసిల్దార్ కు అమరచింత బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరచింత బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుక్కుగూడ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



పెబ్బేరు, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్ తీన్మార్): హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే జన జాతర బహిరంగ సభకు పెబ్బేరు మండలం నుండి శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నేటి జనజాతర సభతో కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపడుతుందని అన్నారు. అన్ని వర్గాలను ఆకర్షించేలా మేనిఫెస్టో ఉంటుందని చెప్పారు. తుక్కుగూడ సభతో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని గుర్తు చేశారు.

## జవహర్ నగర్.. నీటి కి కష్టాలు రానివ్వం

### – నీటి సమస్యా ఉంటే టోల్ ఫ్రీకి ఫోన్ చేయండి
### – కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి

జవహర్ నగర్, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): జవహర్ నగర్ లో జల కష్టాలు రానివ్వమని, సమస్య ఉంటే టోల్ ఫ్రీకి ఫోన్ చేయండని కమిషనర్ తాజ్మోహన్రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కార్పొరేషన్లోని 28 డివిజన్లలో వేసవి దృష్ట నీటి ఎద్దడి రాకుండా ఇప్పటికే ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. నీటి సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9502458449 కు కాల్ చేయాలని తెలిపారు.

# గుత్తి కోయ గుంపులలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**గిరిజనులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



ఏటూరు నాగారం, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని గుత్తి కోయ గుంపులలో గిరిజనులకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, గిరిజనులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఏటూరునాగారం మండలంలోని గుండెటంగ వాయి గుత్తి కోయ గుంపులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏటూర్ నాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, పనులకు వెళ్లే సమయంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గుంపు ప్రాంతాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు ఎక్కువగా వినియోగించే చెలిమే త్రాగు నీటిని పరీక్షించారు, నీరు స్వచ్ఛమైనప్పటికీ ఆరోగ్య దృష్ట్యా వేడి చేసి చల్లార్చిన నీటిని సేవించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు తమ వివరాలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని, సంబంధిత ఏఎన్ఎం ఆశా వర్కర్స్ సహాయంతో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సొంత వైద్యం చేయడం తల్లి బిడ్డకు ప్రమాదమని సూచించారు. గిరిజనుల ఆరోగ్యం విషయంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ పరిధిలోని గుంపు ప్రాంతాలను నిరంతరం ఆశ వర్కర్స్, ఏఎన్ఎం లు నిరంతరం పర్యవేక్షించాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించడంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం గిరిజనుల జీవన విధానం, వారి యొక్క దినచర్య, వేసవికాలంలో అటవీ ప్రాంతంలో లభ్యమయ్యే ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. గిరిజనులకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అలెం అప్పయ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. 100 మందికి వివిధ ఆరోగ్య పరీక్షలు , 25 మందికి మలేరియా, 15 షుగర్ పరీక్షలు చేసామని, గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్
డిఈ వెంకటసతీష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్, ఏఈ మోహన్, గ్రిడ్ అధికారి సంధ్యారాణి , రోయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమలత, ఇద్దరు పోలింగ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ కమల, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏటూర్ నాగారం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీభత్సం సృష్టించిన కారు

**– అతివేగంగా బైకు ను ఢీకొన్న కారు**

**– ఎదురుగా వాహనాలు రాకపోవడంతో అతిపెద్ద ప్రమాదం తప్పింది**

**– అదృష్టవంతులు వాహనదారులు ఇటుక బట్టి కార్మికులు**

**– అతివేగం ర్యాష్‌గా డ్రైవింగ్ బీభత్సం సృష్టించిన్న కారు**

**– తాగి ఈ దారుణానికి చేశాడని స్థానిక గ్రామస్తులు ఆరోపణలు**

**– చెట్ల నీడకు సేద తీరుతున్న వారి మీదుకు దూసుకుపోయిన కారు!!**





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): అతివేగం ర్యాష్‌గా డ్రైవింగ్ తో రోడ్డు పక్కన ఆగి ఉన్న బైక్ ను కారు ఢీకొన్న ఘటన శనివారం వనపర్తి జిల్లా మదనాపురం మండలం దంతనూరు గ్రామం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం ప్రశాంతంగా ఉన్న రోడ్డు ఒకసారిగా కారు బీభత్సం సృష్టించటంతో వాహనదారులు అక్కడ ఉన్న ఇటుక బట్టి కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మధ్యాహ్నం సమయం కావడంతో ఎవరూ రోడ్ల మీద లేరని ఒకవేళ ఇదే ప్రమాదం ఉదయం, సాయంత్రం వేళల్లో జరిగి ఉంటే భారీగా ఘోరంగా ప్రాణనష్టం జరిగి ఉండేదని మండలం ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కారు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొన్నారు. కారు అతివేగంగా రావడంతో ఎదురుగా వస్తున్న వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్ పూర్తిగా దెబ్బతింది.అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఎదురెదురుగా వాహనాలు రాకపోవడంతో భారీ ప్రమాదమే తప్పినట్లు అయ్యిందని, కారు డ్రైవర్ మద్యం తాగి డ్రైవింగ్ చేశాడా! అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది.

# సిపిఎం పై తప్పుడు ఆరోపణలు ఖండిస్తున్నాం

**– సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి**




ఆత్మకూర్, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, అమరచింత మండల కేంద్రంలో స్థానిక జిఎస్ భవన్ లో శనివారం రోజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అమరచింత మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి మాట్లాడుతూ మున్సిపల్ అవిశ్వాసం వేరు అవినీతి అంశం వేరని వారు ఖండించారు. రెండిటిని ఒకదానితో పోలుస్తూ సిపిఎం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ఈ సందర్భంగా వారు తీవ్రంగా ఖండించారు. ఆరుగురు కౌన్సిలర్లతో అవిశ్వాసం పై సంతకాలు చేయించుకొని కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన వారు ఈ నెల నాలుగో తేదీన అవిశ్వాసం సందర్భంగా కేవలం నలుగురు కౌన్సిలర్లు హాజరై అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్ కే నమ్మకం లేని విధంగా వ్యవహరించిన తీరును ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సిపిఐ కౌన్సిలర్ విజయరాములు సిపిఐ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ సిపిఐ మొత్తంగా అమరచింతలో ఒక కౌన్సిలర్ ఉన్న వ్యక్తి చైర్మన్ కావాలని సిపిఎం కు చెందిన ఒక కౌన్సిలర్ ని కూడా తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించిన ఆయన తీరును సిపిఎం తీవ్రంగా విమర్శిస్తుందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా ఆ పక్షాలు బిజెపిపై పోరాడుతుంటే అమరచింతలో దానికి భిన్నంగా బిజెపి వారిని కలుపుకుపోయి అవిశ్వానికి వెళ్ళటం ఏమిటి అని ఆశ్చర్య వ్యక్తం చేశారు. మున్సిపల్ అవినీతిపై పోరాడాలనుకుంటే బిజెపితో జత కట్టిన వారు బయటకు వచ్చి ఇంకా బిజెపి మినహా కలిసి వచ్చే పార్టీలను ఏకం చేసి అవినీతిపై పోరాటానికి సిద్ధం కావాలని హితవు పలికారు. పేరుకు అవినీతి అనే దానిని సాకుగా చూపి చైర్మన్ వైస్ చైర్మన్ పదవుల పందేరంకు కృషిచేసిన వాళ్లే మళ్ళీ సిపిఎం పై తప్పుడు ఆరోపణ చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు రమేష్, మండల నాయకులు ఎస్.అజయ్, ఏ బుచ్చన్న లు పాల్గొన్నారు.

# ఘనంగా హిందుస్థాన్ స్కాట్ అండ్ గైడ్స్ సర్టిఫికేషన్ మరియు గ్రాడ్యుయేషన్ దినోత్సవం



ఆత్మకూర్, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీవాణి హై స్కూల్లో శనివారం హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్లను వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.శివకుమార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ వి నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ...
విద్యార్థులు చిన్నతనం నుంచే సేవ భవాని అలవర్చుకోవాలని, మానవసేవ మాధవసేవ అని క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం చిన్ననాటి నుంచి ఉంటే జీవితములో విజయం సాధించవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులలో ధైర్యం మంచి నడవడిక కలిగి క్రియ నియంత్రణలో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన 103 మంది విద్యార్థులకు సీఐ ఎస్ఐ లు పాఠశాల అడ్వైజర్ టీజే విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ల సర్టిఫికెట్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమాలి, గంగాధర్, లతా ఉపాధ్యాయులు రాఘవేంద్ర గౌడ్, వెంకటేష్, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ బృందం పాల్గొన్నారు.

# యువత రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

**– రుద్రసంద్రం రామలింగం పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి**





నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రుద్ర నముద్రం మాట్లాడుతూ, పాలమూరు పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో అత్యధికంగా యువతని ఉందని పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్ర సముద్రం రామలింగం పేర్కొన్నారు. ఏడు నియోజక వర్గాలలో యువతను పూర్తిగా మర్చిపోయిన రెండు జాతీయ పార్టీలు ఈరోజు లోక్సభ ఎలక్షన్లు ఉన్నాయని చెప్పి అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ రెండు కూడా మాయమాటలు చెప్పి యువత జీవితాలను నాశనం చేస్తున్నది ఆగ్రహ వ్యక్తం చేశారు. నిజంగా యువతపై కేంద్రానికి రాష్ట్రానికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు జిల్లాకు సంబంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. కాబట్టి జీవోలు తీయడం జీవోలు ఇవ్వడం చాలా సులువు దానికి ఇక్కడ పాలమూరు పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న వంశీచందర్ రెడ్డి అనుకుంటే 7 నియోజకవర్గాల్లో యువత కోసం ఒకొక్క నియోజకవర్గానికి 50 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంవ ఏర్పాటు చేసే విధంగా ఉంది నిజంగా యువతపై చిత్తశుద్ధి ఉంటే ఈ పని చల్లా వంశీధర్ రెడ్డి చేస్తారా ??అని అన్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేస్తున్న డీకే అరుణ ప్రభుత్వం కేంద్రంలో ఉంది మరి ప్రతి నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని వారు అన్నారు. కాబట్టి ఏడు నియోజకవర్గాల్లో ఉన్నటువంటి యువత మొత్తం కూడా ఒక్కసారి ఆలోచించండి మీరు వేసే ఓటు ఎంత విలువైందో వాళ్ళిద్దరిలో ఎవరు గెలిచినా ఈ ప్రాంతంలో ఉండేవారు కాదు నేను స్వతంత్ర అభ్యర్థిగా బడిలో ఉంటుందా? నేను ఓడిన గెలిచిన పాలమూరులోనే ఉంటా కాబట్టి ఒక్కసారి ఆలోచించండి విలువైన వజ్రాయుధాన్ని వృధా చేయకండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు వెయ్యండి మీకై మీకోసం పాలమూరులోనే ఉంటా ప్రతి యువత కోసం పని చేస్తాను.

# బాబోయ్ డంపు....తట్టుకోలేక పోతున్న ప్రజలు

**– పెబ్బేరు పట్టణ ప్రజలకు డంపింగ్ యార్డు సమస్య**

**– ఇష్టారీతిగా చెత్తను తగలబెడుతున్న మున్సిపాలిటీ సిబ్బంది**

**– పొగ వ్యాపించటంతో ప్రజల ఉక్కిరిబిక్కిరి**



పెబ్బేరు, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీ ప్రజలకు డంపింగ్ యార్డు సమస్య వెంటాడుతోంది. డంపింగ్ యార్డులో పేరుకు పోయిన చెత్తను ఇష్టారీతిగా తగలబెట్టడంతో దట్టమైన పొగలు పట్టణ వాసులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఈ పొగవల్ల శ్వాసకోశ సమస్యలు వస్తాయని ప్రజలు భయపడుతున్నారు. అసలే ఎండాకాలం ఎండలు భగభగ మండుతున్న తరుణంలో డంపింగ్‌యార్డులో పేరుకుపోయిన చెత్తను తగలబెట్టడంతో పొగవల్ల రోగాల బారిన పడటంతో పాటు వేడికి ఆందోళనకు గురవుతున్నారు. పెబ్బేరు పట్టణంలో జర్నలిస్ట్ కాలనీ ప్రక్కన ప్రస్తుతం చెత్తను డంపింగ్ చేస్తున్నారు. పక్కనే మాస్టర్ మైండ్ పాఠశాల మరియు సంత ఉండడంతో వేలాదిమంది ప్రతి శనివారం సంతకు వస్తూ ఉంటారు. అక్కడ చెత్తను తగలబెట్టడంతో స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. చాలామంది పొగవల్ల రోగాల బారిన పడ్డారు. మునిసిపల్ సిబ్బంది, నిప్పు పెట్టిన సమయాల లో వచ్చే పొగ మంచులా వ్యాప్తించి పట్టణంలోని పలు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. చిన్నారులకు, వృద్దులకు, ఆస్తమా రోగులకు శ్వాసకోశ వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడేందుకు ఆస్కారం ఎక్కువగా ఉంటుందన్నారు. ఇకనైనా డంపింగ్ యార్డును పట్టణానికి దూరంగా మార్చాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయంపై మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరడానికి ఫోన్ చేయగా ఫోను ఎత్తడం లేదు. ఇదే విషయం మున్సిపల్ చైర్మన్ కు ఫోన్ చేయగా ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ కు చెప్పినా కూడా వినిపించుకోవడం లేదని, ఆ డంపింగ్ యార్డ్ వల్ల స్థానికంగా సంత ప్రజలు మరియు పాఠశాల విద్యార్థులు పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

# కమ్యూనిటీ హాల్ స్థలంపై సమస్యను పరిష్కరించిన బండా ప్రకాష్

**కృతజ్ఞతలతో బండా ప్రకాష్ కి ధన్యవాదాలు తెలియచేస్తూ హర్షం వ్యక్తం**



మేడ్చల్ మల్కాజ్గిరి, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్)::మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం, జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ ముదిరాజ్ బంధువులు సోమ నర్సింగరావు ముదిరాజ్ అధ్యక్షతన భాగ్యనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ స్థలము పై ఉన్న సమస్యను పరిష్కరించాల్సిందిగా అలాగే భవన నిర్మాణం కొరకు సహకరించమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ డా బండా ప్రకాష్ ముదిరాజ్ ని గతంలో కలసి విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన ఆయన సంభందిత అధికారులతో మాట్లాడి భూమి పై నెలకొన్న సమస్యను పరిష్కరించడం జరిగినది అలాగే మొదటి విడతగా తన నిధుల నుండి ఐదు లక్షలు మంజూరి చేయడం జరిగినది. ఆ నిధులతో భవన నిర్మాణాన్ని చేపట్టి అయొక్క భవనాన్ని రోడ్లు భవనాల శాఖ, జిల్లా కలెక్టర్ ద్వారా మొదటి దశ నిర్మాణం పనులు పూర్తి చేసి ముదిరాజ్ బందువులకు స్వాదీన పరుస్తూ ఉత్తర్వులు జారీ చేసిన (అప్పగించిన) సందర్భంగా స్థానిక ముదిరాజ్ బంధువులు బండా ప్రకాష్ ముదిరాజ్ కి ధన్యవాదాలు తెలియచేస్తూ హర్షం వ్యక్తం చేయడమైనది.

# ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పి సుధాకర్ టీ. ప్రవీణ్ లు ఎన్నిక






ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా 46వ మహాసభలు ఉత్సాహభరితంగా ఖమ్మం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో జరిగాయి. ఈ మహాసభలో నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సుధాకర్, ప్రవీణ్ లు ఎన్నికైనట్లు రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు. మరొక 23 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నిక చేస్తూ జిల్లా కార్యవర్గం 9 మందితో ఏర్పాటు చేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా బెజవాడ సాయి శేషు, దొంతబోయిన వెంకటేష్, వంకాయల రాజు, పోతబోయిన సరళ, సహాయ కార్యదర్శిగా చింతల సంగీత, కోటా ప్రేమ్ కుమార్, చేపల వెంకటేష్ ఎన్నిక అయినట్లు ఆయన ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ జిల్లాలో భవిష్యత్తులో వారు పని చేయాల్సినటువంటి తీర్మానాలను ప్రవేశపెట్టారు.

1. ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి
2. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్స్, డైట్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి
3. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి
4. కూసుమంచి తల్లాడ కొనిజర్ల వేంసూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి
5. వైరా కారేపల్లి ఏనుకూరు తిరుమల పాలెం బోనకల్లు మండల కేంద్రాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి
6. విద్యార్థినిలు మహిళలపై జరిగే దాడులను అరికట్టి పకడ్బందీగా చట్టాలను ఏర్పాటు చేయాలి

పలు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేశామని వారు తెలియజేశారు.

ఈ మహాసభలో జిల్లావ్యాప్తంగా పనిచేసే ఎస్ఎఫ్ఐ నాయకత్వం జిల్లా కమిటీ సభ్యులు వీరేందర్, వెంకటలక్ష్మి, అజయ్, ఉమేష్, లాస్య తదితరులు పాల్గొన్నారు.

# కేయు డిగ్రీ 1,3,5 సెమిస్టర్ పరీక్షా పలితాలు విడుదల

హన్మకొండ కేయు, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 2023వ సంవత్సరంలో నిర్వహించిన కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ (బి.ఎ/బి.కాం/బి.ఎస్.సి/బిబిఎ/హనర్స్/వొకేషనల్) మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షా పలితాలను వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ విడుదల చేసారు.

మొదటి సెమిస్టర్ పరీక్షల్లో 24.41 ఉత్తీర్నత సాదించినట్టు, మూడవ సెమిస్టర్ పరీక్షల్లో 30 శాతం, ఐదవ సెమిస్టర్ పరీక్షల్లో 44.45 శాతం ఉత్తర్నిత సాదించినట్టు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.kakatiya.ac.in లో చూడవచ్చు అని పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్ నరసింహ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య వి.రామచంద్రం, అదనపు



పరిక్షల నియంత్రణ అధికారిణి లు డాక్టర్ తిరుములా దేవి, డాక్టర్ ch.రాధిక, క్యాంపు ఆఫీసర్ లు డాక్టర్ అసిం ఇక్బాల్, నాయకపు సమ్మయ్య పాల్గొన్నారు.

# కోదండ రామాలయ ప్రతిష్టాపన మహొత్సవ కరపత్రం ఆవిష్కరణ

నేరేడుచర్ల, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవ కార్యక్రమం కరపత్రాన్ని శనివారం ఆలయ కమిటీ ఆవిష్కరించింది. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో దాతల సహకారంతో సుమారు రూ 4కోట్లతో నిర్మించిన కోదండ రామాలయం ప్రతిష్టాపన ఈనెల 19 , 20 , 21 తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ శాశ్వత ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, కొణతం సత్యనారాయణ రెడ్డి, రాచకొండ రామ మోహన్ రావు, రాచకొండ నాగ మాధవ్, నాగండ్ల శ్రీధర్, రాగిరెడ్డి గోపాలరెడ్డి, ఎడవెల్లి వెంకటరెడ్డి, పులిజాల రమణారావు, ఉప్పల కృపాకర్, మురారి శెట్టి రమేష్ గోళ్ళ సుధాకర్, టివన్ స్వామి, యీగా శ్రీనివాసరావు, దొంతి రెడ్డి



రమణారెడ్డి, మానుకొండ రామ్ రెడ్డి, జింకల భాస్కర్, తదితరులున్నారు.

# ఆదిభట్ల మున్సిపాలిటీ ఛైర్మన్గా మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ నూతన ఛైర్మన్ గా మర్రి నిరంజన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ కామండ్ల యాదగిరి ఎన్నికయ్యారు. ఏడుగురు కాంగ్రెస్, ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కలిపి మొత్తం 13 మంది నిరంజన్ రెడ్డికి మద్దతు తెలపడంతో ఛైర్మన్ గా నిరంజన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతు ఆదిభట్ల మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యంగా కౌన్సిలర్లకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా శక్తి మేరకు కృషి చేస్తానని అన్నారు.



# ఉపాధి బకాయి డబ్బులు చెల్లించాలి

**– వేసవి అలవెన్స్ లను పునరుద్ధరించాలి**

**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనపూర్ మండలం వెనికి తాండ గ్రామపంచాయతీ మరియు కర్నే తాండ గ్రామపంచాయతీలలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల ప్రదేశాలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలూ, తమ సమస్యల గోడును వినిపించారు.

ఉపాధి పనులు చేయబట్టి ఎనిమిది వారైనా నేటికీ కూడా ఉపాధి కూలీ డబ్బులు రాలేదని, తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా ప్రతి కుటుంబానికి 100 రోజులే కాబట్టి, ఈ వంద రోజులు పూర్తి అయితే, ఇటు ఉపాధిలో పని దొరకదు, అటు వ్యవసాయంలో పనులు ప్రారంభం కావు, తిరిగి మేము పల్లెలు వదిలి పట్టణాలకు యధావిదీ వలసలు వెళ్లే పరిస్థితి దాపురిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడడం జరిగింది. 43 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉపాధి పనులు చేసిన తక్కువ కూలే వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేలలు గట్టి పడటం మూలంగా తవ్వలేని పరిస్థితి ఏర్పడింది అని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. కర్నె తాండలో 8 వారాల కూలీలు పనిచేసినప్పటికీ పేస్లిప్లు ఇవ్వలేదని, మంచినీళ్ల సౌకర్యం కూడా లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.



సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ, పనిచేసిన 8 వారాల కూలీ డబ్బులను ఉగాది పండుగ లోపు తక్షణమే చెల్లించాలని, తీవ్ర ఎండలో పని చేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ లను పునరుద్ధరించాలని, పారా, పలుగు, గంపలకు రోజువారిగా 10 రూపాయల చొప్పున ఇవ్వాలని, వారం వారం కూలీలకు పే స్లిప్పులను అందజేయాలని, కరువు ఏర్పడిన దృష్ట్యా ప్రతి మనిషికి 100 రోజుల ఉపాధి పని కల్పించి, రోజు కూలి 600 రూపాయలు ఈ ఏప్రిల్ నెల నుంచి చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది.

చేసిన పనికి బకాయి డబ్బులు ఉగాది లోపు చెల్లించకుంటే సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ బహిరంగ సభ కు భారీగా తరలివెళ్లిన అల్వాల్ కాంగ్రెస్ నాయకులు

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో హైదరాబాద్ లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయ వంతం చేయాడనికి వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, అల్వాల గ్రామం నుండి శనివారం మధ్యాహ్నం కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు సంబం ధించిన మరో అయిదు గ్యారెంటీలను తుక్కుగూడ భారీ బహిరంగ సభలో విడుదల చేస్తారని అన్నారు. పెద్ద ఎత్తున మంది జనసమీకరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.సభకు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో శేకర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, ఆదిత్య, గోవర్ధన్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు, తరలివెళ్లారు.



# మరోసారి బిజెపిని గెలిపించండి

**– వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము**

పెబ్బేరు, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): బిజెపి 44 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనపర్తి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు నారాయణ జెండా ఎగరవేశారు. రాంనగర్ కాలనీలో పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో 13వ వార్డు రాంనగర్ కాలనీలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు నారాయణ టిఫిన్ బయట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు 13 వార్డు బత్తిని మధు మాట్లాడుతూ బిజెపి పార్టీ నలభై నాలుగు సంవత్సరాలలో భారతదేశాన్ని నాలుగవ స్థానం దేశాన్ని ప్రపంచ దేశాలలో చేసిన నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ, రాబోయే కాలంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాదనూ గెలిపించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుల అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, పార్లమెంట దాసరి ప్రవీణకృష్ణ గౌడ్, నరేష్, గోవిందు, పవన్, కార్యదర్శులు రాయన్న, సాగర్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు

**– ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి**

**– రాజ్యసభ సభ్యుడు బడుగు లింగ యాదవ్**

**– మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్**

గరిడేపల్లి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): హుజూర్నగర్ నియోజకవర్గంలో రైతులు దీక్ష కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి. 2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారు. వారి కుటుంబాలను ఏ మంత్రీ పరామర్శించడం లేదు. ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదు. కరెంటు లేదు, నీళ్లు లేవు. కన్నీళ్లే మిగిలాయి. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలి. చనిపోయిన రైతుల కుటుంబాలకు 20 లక్షలు పరిహారం చెల్లించాలి. కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు, చిల్లర మాటలు మాని, రైతులను కాపాడాలి. మమ్మల్ని తిట్టండి కానీ రైతులను ఆదుకోండి. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ రైతులు దగ్గరికి వస్తున్నాడు కాబట్టి బీజేపీకి రైతులు ఇప్పుడు గుర్తొస్తున్నారు. మీతో చెప్పుతో కొట్టించుకోవడానికి మిమ్మల్ని గెలిపించింది? కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదు. కాంగ్రెస్ వచ్చింది,





కరువొచ్చింది. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారు. మాట తప్పిన మీకు మళ్లీ మేనిఫెస్టో పెట్టే నైతిక అర్హత లేదు. రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది. రైతులు ధైర్యంగా ఉండాలి. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు. మీకు అండగా మేముంటాం. అదేవిధంగా హుజూర్నగర్ నియోజకవర్గం ప్రజల ఓట్లతో గెలిచి కనీసం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఈ ప్రాంత ప్రజలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని పక్కా ఖమ్మం జిల్లా మంత్రులు మన ప్రాంతం మీదగా సాగర్ వాటర్ తరలించకపోతుంటే హుజూర్నగర్ కోదాడ ప్రాంత రైతులకు కనీసం తాగునీరు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని వారు యదేవా చేశారు. హుజూర్నగర్ బిఆర్ఎస్ రైతు దీక్షలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణా నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గడేపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వారం సహకార సంఘం ఛైర్మన్ వీరంరెడ్డి శంబి రెడ్డి, సీనీయర్ నాయకులు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కిత రామారావు, మేకల శోభన్ బాబు, గానం బండ మాజీ సర్పంచ్ వీరస్వామి, రామ్, సైదులు, పిడమర్తి అంజి, హేమ్లా నాయక్, మామిడి వెంకటేశ్వర్లు, నకరికంటి ప్రసాద్, గాలి రామకృష్ణ, భానోత్ వెంకటేశ్వర్లు, ములకలపల్లి రవి, చామకూరి అంజి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యాచారం, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని యాచారం మండలం, మొండి గౌరెల్లి గ్రామం లో బూత్ అధ్యక్షులు గుడాల వెంకటేష్, శెట్టిపల్లి శివ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం ఎవరి ఇంట్లో నుండి వారు టిఫన్ బాక్స్ తెచ్చుకొని బోజనాలు చేసారు. ఈ యొక్క కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో నరేంద్ర మోడీ బలపరిచిన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నరసయ్య గౌడ్ ను కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి భారీ మేజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు మాజి ఉపసర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, కోలన్ మల్లా రెడ్డి, ఎలిమినేటి ప్రతాప్ రెడ్డి, గుర్రం రాంరెడ్డి, గుర్రం నర్సింహా రెడ్డి, విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, కుంటి పాండు యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు నక్క శ్రీనివాస్ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు గుర్రం శైలజ రెడ్డి, మాధం జంగయ్య,



మాజి ఉపసర్పంచ్ కుంచరపు సందీప్ రెడ్డి, కుంచరపు ప్రవీణ్ రెడ్డి, మొగిలి శ్రీకాంత్ రెడ్డి, కుంటి మల్లేష్, మర్రిపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓకే మండలం నుంచి ఇద్దరు ఇన్చార్జులు కావడం గర్వకారణం

**– గట్టు రాజు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారిని అధిష్టానం గుర్తిస్తుందని పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు హర్షం వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణలో 119 నియోజకవర్గాలకు ఇన్చార్జిలను నియమిస్తూ బుధవారం ఒక ప్రకటన రిలీజ్ చేశారు. దానిలో భాగంగా వనపర్తి నియోజకవర్గానికి ఇన్సూరెన్స్ విభాగం ఛైర్మన్, హైకోర్టులో ప్రభుత్వపు న్యాయవాది డి.హంసు వర్మ ను నియమించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గానికి అబ్జర్వర్ గా నియమించింది. వనపర్తి శాసనసభ్యులు తూడి మేగారెడ్డి విజయంలో కీలక పాత్ర పోషించారు. డి.హంసు వర్మ పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ వాసి. తెలంగాణ ఉద్యమకారుడు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి, అలంపూర్ నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించింది.



గత అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల్ నియోజకవర్గానికి ఇన్చార్జిగా పనిచేశారు. అక్కడ పార్టీ బలోపేతానికి చాలా కష్టపడ్డారు కానీ 5000 తక్కువ మెజార్టీతో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. సత్య రెడ్డి పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ వాసి, సత్య రెడ్డి, హంసు వర్మ పెద్దమందడి మండలవాసులు కావడం పట్ల మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు హర్షం వ్యక్తం చేశారు.

# జన జాతర సభకు తరలిన వెలటూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**– జెండా ఊపి ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.జగదీశ్వర్ రెడ్డి**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, వెలటూర్ గ్రామంలో, నేడు తుక్కుగూడ లో జరగబోయే జన జాతర బహిరంగ సభకు, వెల్టూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రంగాపురం జగదీశ్వర్ రెడ్డి (బంగ్లా బాబు) ఆధ్వర్యంలో సుమారు 60 మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బస్సులో బయలుదేరారు. తుక్కుగూడ భారీ బహిరంగ సభకు బయలుదేరకముందు, గ్రామ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి లాంఛనంగా జెండా ఊపి బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్. జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఈ సభలో పాల్గొంటారు కాబట్టి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ బయలుదేరి సభకు సంఘీభావం తెలపాలని ఆర్. జగదీశ్వర్ రెడ్డి అన్నారు.

ఈ సభకు బస్సు సౌకర్యం కల్పించినందున ఆర్. జగదీశ్వర్ రెడ్డి జెండా ఊపి లాంచనంగా బయులుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో, కుర్వ బాల్ చంద్రయ్య( గ్రామ మాజీ సర్పంచ్), ఉప్పరి రామచంద్రయ్య, జి ఎల్ మహేశ్వర్ రెడ్డి, చందు రెడ్డి, వడ్డే శేఖర్ ( వడ్డెర సంగం గ్రామాధ్యక్షులు), మిల్లర్ రాజు, పూజరి శ్రీను, కుమ్మరి బాలస్వామి, పట్నం సత్యన్నా, ఖానాపురం మన్యం,



రుక్మద్దీన్, పెద్ద నాగరాజ్ గౌడ్, దయ్యాల చిన్న నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

# కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



రామన్నపేట, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): మండలంలోని నిదానపల్లి గ్రామానికి చెందిన గంగాపురం మల్లేష్ డ్రైవర్ గా హైదరాబాదులో జీవనం కొనసాగిస్తున్నాడు. ఫిబ్రవరి 12 తేదీ, 2023 నాడు వృత్తిలో భాగంగా కార్ డ్రైవింగ్ వెళ్లగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి లెఫ్ట్ హ్యాండ్ లెఫ్ట్ లెగ్ పడిపోయాయి. దాదాపు ఐసీయూ లో 30 రోజులు ఉన్నారు. నాలుగు నెలలు బెడ్ మీద ఉన్నారు. వారి ఇద్దరు పిల్లల చదువుల ఖర్చులు, వారి మెడికల్ ఖర్చులు రోజువారీ కూలి చేస్తూ వారి సతీమణి గంగాపురం రాధ ఇంటిని పోషిస్తున్నది, వారి విషయం తెలుసుకున్న కన్న ప్రతినిధులు, వెంటనే విషయాన్ని , అమెరికా లో ఉన్న కన్నసంస్థ బోర్డుమెంబర్స్ కి తెలియజేయగా, వెంటనే రూ.20000/- ఇరవై వేల రుపాయలు హాస్పిటల్ ఖర్చులకు, వారి పిల్లల చదువులకు పంపించారు.కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా పంపించిన రూ.20వేల ఆర్థికసాయాన్ని కన్న స్థానిక వాలంటీర్లు అంతటి స్వామి, నాతి కాటమయ్య, నాతి స్వామి, నాతి పాండు, మల్లమ్ మహేష్, నాతి రామకృష్ణ, చంద్రశేఖర్, రాఘవేంద్ర అందజేశారు. వారూ మాట్లాడుతూ కన్న చేస్తున్న సేవలను అభినందిస్తూ, గంగాపురం మల్లేష్ కుటుంబానికి పరామర్శిస్తూ, ఆ భగవంతుడు వారి కుటుంబానికి శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**జూన్ 10 నాటికి పనులు పూర్తయ్యేలా పని చేయాలని ఆదేశాలు**



ములుగు, ఏప్రిల్ 06 (తీన్మార్ న్యూస్): మన పిల్లల బంగారు భవిష్యత్తు కోసం చేపడుతున్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజతో కలిసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రతి పాఠశాలలో ఉన్న ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి ఆదర్శ మహిళ కమిటీలో చోటు కల్పించడం జరుగుతుందని, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలికి, ప్రధానోపాధ్యాయులకు జాయింట్ చెక్ పవర్ తో ప్రత్యేక బ్యాంకు ఖాతాను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 353 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వాటిలో 122 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, మిగిలిన 231 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనకు పనులు చేపట్టాలని తెలిపారు. ఏప్రిల్ 15 వ తేదీ నుండి పనులను ప్రారంభం కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను గుర్తించాలని, వాటికి ప్రతిపాదనలు రూపొందించి పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయిలెట్లు, త్రాగు నీటి సరఫరా, తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో జూన్ 10 నాటికి మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సంబంధించి నిధులకు ఎటువంటి కొరత లేదని, పనులు జరిగిన వెంటనే సంబంధిత బిల్లులను జిల్లా స్థాయిలో క్లియర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌలిక వస్తువుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీర్లు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొందుగులలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజాపేట, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం బొందుగుల గ్రామములో జెండా ఆవిష్కరన, టిఫిన్ పే చర్చ, పార్టీ సినీయర్ నాయకుల సన్మనం మరియు పలు కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల్ నాయకులు పుట్ట వీరయ్య, చాపురం శ్రీశైలం, బీజేవైఎం మండల్ ప్రధాన కార్యదర్శి వట్టెం శ్రీకాంత్, బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు ముత్యం రాజు, బీజేపీ గ్రామశాఖ నాయకులు రాజం నగేష్, అమరాజు సిద్దులు, అమరాజు నర్సింహులు, తరిగొప్పుల భాస్కర్, బోడ రమేష్, రాజమైన కుమార్, బాల్థ కనకయ్య, బీజేవైఎం గ్రామశాఖ అధ్యక్షులు బాల్థ శ్రీకాంత్, బీజేవైఎం గ్రామశాఖ నాయకులు కోనేటి శ్రవణ్, పొన్నబోయిన రాజు, గుండగోని అజిత్, కాలూరి వెంకటేష్, ముత్యం ప్రవీణ్, కిసాన్ మోర్చా మండల్ ఉపాధ్యక్షులు అమరాజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించిన నంగునూరు చంద్రశేఖర్ గుప్తా







రాజపేట, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత అతి పురాతన కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన నూతన సంవత్సర శ్రీ క్రోధనామ సంవత్సర పంచాంగాన్ని ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు, టిఎంసి సంస్థల చైర్మన్ నంగునూరు చంద్రశేఖర్ గుప్తా శోభారాణి దంపతులు ఆవిష్కరించారు. శనివారం మొదట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నూతన సంవత్సర పంచాంగం కు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలను జరిపారు. అనంతరం హైదరాబాద్ మేడిపల్లి లోని తిరుమల బ్యాంకు లో చంద్రశేఖర్ శోభారాణి పుణ్య దంపతులు పంచాంగం ఆవిష్కరణ చేశారు. ప్రత్యేక పూజలు చేసిన పంచాంగం నంగునూరు రాజేశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా నంగునూరు చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఎంతో ప్రాశస్త్యాన్ని మహిమను కలిగి ఉందన్నారు. ఆలయంలో చేపట్టే అభివృద్ధి పనులకు, సేవా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారాన్ని అందించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు సభ్యులుగా ఉప్పల పెద్ద పోచయ్య స్థానంలో ఉప్పల రమేష్, బెజగం వెంకటయ్య స్థానంలో బెజగం శ్రీనివాసులు ను నియమించారు. ఆలయ అభివృద్ధి, సేవా కమిటీ సభ్యులుగా బెజుగం నాగభూషణం, బెజగం రాజేశ్వర్, బుడమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, గంగిశెట్టి శివశంకర్, పెద్ది సంతోష్ కుమార్, బెజుగం చంద్రశేఖర్, మార్త జగదీశ్వర్, నాల్ల శేఖర్, ఉప్పల శ్రీనివాసులు, నంగునూరు రాజేశ్వర్, ఇమ్మడి నర్సింలు లను నియమిస్తూ నంగునూరు చంద్రశేఖర్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. వీరు ఐదు సంవత్సరాల కాలం పాటు కొనసాగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు నంగునూరు రంగయ్య గుప్తా నంగునూరు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నంగునూరు చంద్రశేఖర్ శోభారాణి దంపతులను బెజగం నాగభూషణం గుప్త ప్రత్యేక శాలువాతో సత్కరించారు. నూతనంగా నియమితులైన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు ప్రత్యేక జ్ఞాపికను అందజేసి చంద్రశేఖర్ గుప్తా అభినందించారు. నూతనంగా రూపొందించిన పంచాంగం ను పరిశీలించినాయన సంతోషం వ్యక్తం చేశారు. సంవత్సర కాలం పాటు ఆలయంలో జరిగిన విశేష పూజా కార్యక్రమాలు వివరాలు ఫోటోలను పంచాంగం లో ముద్రించడం ఆదర్శంగా ఉందని నంగునూరు చంద్రశేఖర్ గుప్తా కితాబిచ్చారు. ఆలయంలో శ్రీ వాసవి మాత, శివలింగం, నాగబంధం, నవగ్రహాలు, ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించాలని ట్రస్టు సభ్యులు అభివృద్ధి కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నారు. అందుకోసం దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# తాగునీటి సరఫరా కి పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే ఆదేశాలు జారీ**





భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్షేత్ర స్థాయిలో పరిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు. శనివారం నాడు ఆయన మున్సిపల్ కమీషనర్లు, ఆర్.డబ్లు.ఎస్. ఇంజనీర్లతో, ఎంపీడీఓలు, ఎంపీవోలతో మండలాలు, మున్సిపాలిటీల వారీగా తాగునీటి పంపిణి, సరఫరా, పనులు, మరమ్మత్తులపై సమీక్షించారు. మిషన్ భగీరథ సరఫరా, పవర్ బోర్లు, చేతి పంపులే కాకుండా ప్రతి గ్రామంలో, వార్డులో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పెట్టుకోవాలని, రోజువారి పంపిణీ అందుకు తగిన విధంగా సరఫరా ఉండాలని, తేడా ఉంటే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని, సరఫరాలో సమస్యలుంటే గుర్తించాలని, ప్రతి ఒక్క ఇంటికి తాగునీటి సరఫరా కావాలని ఆదేశించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో పేర్కొన్న విధంగా త్రాగునీటి సమస్యలు రాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన ముఖ్యమని, గ్రామాలలో, అర్బన్ వార్డులలో ఏ ఒక్క బోరు కూడా పనిచేయకుండా ఉండకూడదని ఆదేశించారు. ఎస్డిఎఫ్ ప్రత్యేక అభివృద్ధి నిధులు, గ్రామపంచాయతీ నిధులు, సంబంధిత శాఖల నిధులు బోర్లు, పైప్ లైన్ల మరమ్మతులకు వినియోగించుకోవాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, సమస్యలు వస్తే అధికారులందరూ సమన్వయంతో పరిష్కరించాలని, ప్రజలకు తాగునీటిని అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం త్రాగునీటి పంపిణి, సరఫరా, మరమ్మత్తుల వివరాల ప్రతి అంశాన్ని నమోదు చేయాలని, రోజు వారి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఆర్.డబ్లు.ఎస్. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలి

**– జిల్లా అదనపు న్యాయమూర్తి కే.మారుతి దేవి**





భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): ఆరోగ్యం పై అవగాహన అందరికి అవసరం అని మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి కె.మారుతీ దేవి అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాదాద్రి-భువనగిరి ఆధ్వర్యంలో భారత రెడ్ క్రాస్ సొసైటీ మరియు జిల్లా వైద్య శాఖ సంయుక్తంగా నిర్వహించిన ప్రజారోగ్య సమస్యలు, పరిష్కారాలు, చికిత్స కోసం వైద్య అవగాహన శిబిరం రహీంఖానాగూడ, బీబీనగర్ మండలంలో జరిగిన కార్యక్రమంలో ఆవిడ ప్రసంగిచారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.దశరథ రామయ్య, మొదటి ప్రథమ శ్రేణి న్యాయ మూర్తి, డి.నాగేశ్వర రావు, హరనాథ్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, షేక్ హమీద్ పాషా, డైరెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ, బాలాజీ, భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్, రహీమ్, భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు, డా.యాదగిరి, బీబీనగర్ వైద్య అధికారి, వేంకట రెడ్డి, వివెర హెూటల్ చైర్మన్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కరించాలి



ఆత్మకూరు, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): మండలంలోని దేవరపల్లి గ్రామంలో శనివారం రోజు ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో గత 19 సంవత్సరాలుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కూలీ రేట్ల పెంపకొరకు అనేక ఉద్యమాలు చేసిందని దాని ఫలితంగానే ప్రభుత్వం 28 రూపాయల పెంచిందని ఈ పెంపు ఏమాత్రం సరిపోదని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నానాటికి నిర్వీర్యం చేస్తుందని, చట్టంలో ఉన్నటువంటి అనేక మౌలిక వసతులను తీసివేసిందని అన్నారు. భవిష్యత్తులో ఉపాధి హామీలు ఉన్నటువంటి సమస్యలు అన్ని పైన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి పంచాయతీ సెక్రెటరీ తో కలిసి ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

# కురుమ సంఘం మండల అధ్యక్షునిగా వస్పరి సుధాకర్ ఎన్నిక





రాజాపేట, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): కురుమలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో, సమాన వాటా దక్కాలని కురుమలను చైతన్య పరుస్తూ గత రెండు నెలలుగా మండల పరిధిలోని గ్రామాలన్ని తిరుగుతూ గ్రామ కమిటీలను పూర్తి చేసుకొని శనివారం రాజపేట మండల కేంద్రంలోని భజన మందిరంలో సమావేశమై మండల కురుమ సంఘం అధ్యక్షునిగా వస్పరి సుధాకర్ ను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా జూకంటి ప్రవీణ్ కుమార్, మీసబాల మల్లయ్య, చిన్నం బాలరాజ్, గౌరవాధ్యక్షులుగా పుప్పాల నరసయ్య, గౌర బక్కయ్య, పోసుకొండ రాములు, ఉపాధ్యక్షులుగా, గవ్వల సిద్దేశ్వర్, రేగు సిద్దులు, బల్థ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బింగ్గి కరుణాకర్, సహాయ కార్యదర్శులుగా పోసిగొండ కిష్టయ్య, ఏమ్మ భాస్కర్, కార్యదర్శులుగా మైల మల్లేశం, జన్నే సిద్దులు, కోశాధికారిగా బోడ పట్ల అశోక్, యువజన విభాగం అధ్యక్షులు కాకర్ల ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రావుల ఉపేందర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కురుమ సంఘం అధ్యక్షులు, కుల పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



పెబ్బేరు, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామంలో ఎంఐఎం మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ పండగ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అఫ్రాజ్ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ పర్వదిన వేడుకలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఐఎం మండల ఉపాధ్యక్షులు జాకీర్, ఎండి గౌస్, అమేర్, సమీర్, ఆమీన్ పాషా, ఇర్ఫాన్, మరియు తోమాలపల్లి గ్రామ మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ కాన్వాయ్ తో తుక్కుగూడ సభకు బయలుదేరిన ప్రభుత్వ విప్ బీర్ల



యాదగిరిగుట్ట, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): హైదరాబాదులోని తుక్కుగూడ లో శనివారం జరిగే బహిరంగ సభకు యాదగిరిగుట్ట నుండి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో సుమారు 300 కార్ల భారీ కాన్వాయ్ తో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జెండా ఊపి జన జాతరకు వెళ్లారు. సభలో ప్రకటించ బోయే ఐదు న్యాయలు 25 గ్యారంటీలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు భరోసానిస్తాయని ప్రభుత్వ విప్ ఐలయ్య అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ తుక్క గూడకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



నేరేడుచర్ల, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే జన జాతర బహిరంగ సభకు నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల, గ్రామ, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతంచిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, గరిడేపల్లి మండల నాయకులు అంజన్ రెడ్డి, పెండెం శ్రీనివాస్ గౌడ్, కటికం రమేష్, వేణు సుందర నాగేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా వాహనాల్లో తరలి వెళ్లారు.

## మల్లారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల



రామన్నపేట, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): మండలంలోని కొమ్మాయి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండె శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మారేపల్లి మల్లారెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఆయురారోగ్యాలతో త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజరెడ్డి, చిట్యాల కనకదుర్గ దేవాలయం కమిటీ చైర్మన్ ఆంజనేయులు,ఎర్ర శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంకి గురైన పెద్దమందడి ఎంపీడీవో

### – ఎంపిడిఓ సద్గుణ కు త్రీవ గాయాలు



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): పెద్దమందడి ఎంపీడీవో సద్గునకు రోడ్డు ప్రమాదంలో గాయాలైనాయి. శనివారం మండల పరిధిలోని మద్ది గట్ల గ్రామానికి ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన అనంతరం తిరిగి వస్తుండగా బైక్ పై పంచాయతీ కార్యదర్శి సతీష్ మరియు ఎంపీడీవో వస్తుండగా అడివి పంది బైక్ కు ఢీకొట్టడంతో కిందపడి గాయాలు అయినట్లు ఎంపీఓ శ్రీరాంరెడ్డి తెలిపారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్ధమందాడి లో ప్రథమ చికిత్స చేయించి ఉమ్మడి జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

## బయటపడ్డ ముంపు గ్రామాలు

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా. బోయిన్ పల్లి మండలం మాన్వాడ వద్ద మిడ్ మానేర్ నిర్మించిన రాజరాజేశ్వర జలాశయం నుండి దిగువకు నీళ్ల వదలడంతో మిడ్ మానేరులో మునిగిపోయిన గ్రామాలు బయటపడుతున్నాయి. తాము నివసించిన ఇళ్లను చూడడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ జలాశయం కింద 11 గ్రామాలు పూర్తిగా, మరో 8 గ్రామాలు పాక్షికంగా మునిగిపోయాయి. కొదురుపాక, నీలోజిపల్లి, అనుపురం, కొడుముంజ తదితర గ్రామాల్లో ఇల్లు, వాటర్ ట్యాంకులు, దేవాలయాలు తేల్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా తమకు ఆయా గ్రామంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. రెండేళ్ల క్రితం సైతం మిడ్ మానేరులో నీరును దిగువకు వదలడంతో ఇలాగే గ్రామాలు బయటపడ్డాయి.

# ఉపాధి హామీ పనికి దినసరి వేతనం 300 రూపాయలు అమలు చేయాలి

### – తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పనికి దినసరి వేతనం రూ.300/- రూపాయలు సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు చిట్యాల మండలం పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అనంతరం కార్మికులతో మాట్లాడుతూ మూడోసారి నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనిని, ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయడం ఖాయమని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులను పెద్ద ఎత్తున కోత



విధించిందని అన్నారు. గత సంవత్సరం 90 లక్షల కోట్లు కేటాయించిన మోడీ ప్రభుత్వం 63 లక్షల కోట్లకు తగ్గించిందని, ప్రజా పంపిణీ వ్యవస్థకు కేటాయించే నిధులను కూడా భారీ ఎత్తున కొత్త విధించిందని, కోట్లాదిమంది గ్రామీణ పేదలు చేయడానికి పని లేక తినడానికి తిండి లేక వలసల దారి పడుతున్నారని చెప్పారు. దేశ సంపద ఒక్క శాతం మంది చేతిలోనే కేంద్రీకృతం అయిందని మెజారిటీ ప్రజలు ఒక్క పూట తిండి దొరక్క ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున ఆహార సంక్షోభం దేశాన్ని చుట్టుముట్టిందని నిత్యవసర సరుకులైన గ్యాస్ కూరగాయలు పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటిని కంట్రోల్ చేయకుండా ప్రభుత్వం గుడ్లప్పగించి చూస్తుందని గ్రామీణ నిరుద్యోగం పేదరికం పై పైకి పాకిందన్నారు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని రెండు కోట్ల ఇండ్లు నిర్మాణం చేసి అందిస్తామని పేదల ఎకౌంట్లో 15 లక్షలు వేస్తామని నల్లధనాన్ని విదేశాల నుండి తీసుకొస్తామని మాటలు చెప్పి నిలువునా మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, మండల నాయకులు లడే రాములు, గుండెపూరి యాదమ్మ, ఒర్సు రామచంద్రం, ఆరూరి తిరుమలయ్య, రామలింగయ్య, అలివేలు,



అంజయ్య, నర్మద, తిరుమలేష్, సునీత, తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీల ఎన్నిక, పెద్ద కాపర్తి గ్రామ కమిటీ, అధ్యక్షులు గా ఒర్సు రామచంద్రం, ఉపాధ్యక్షులు గుండెపూరి యాదమ్మ, అరగంట చిన్న బుచ్చమ్మ, ప్రధాన కార్యదర్శి గా బడే లావణ్య, సహాయ కార్యదర్శిలు గా ఏర్పుల ప్రణీత, పొట్లపల్లి భవాని, కోశాధికారి గా తొలిచూరి మంజుల లను, ఆరెగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు గా కొలను అనిత, ఉపాధ్యక్షులు గా మోటే కృష్ణ భాయి, ఆరూరు నరసింహ, ప్రధాన కార్యదర్శి గా బన్వారి మమత, సహాయ కార్యదర్శిలు గా ఆరూరి తిరుమలేష్, మునాల హరిత, కోశాధికారి గా ఆరూరి రామలింగయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పెద్దపల్లిలో ఆసక్తికరంగా పోటీ..

కరీంనగర్: తెలంగాణలో లోక్‌సభ సమరం ఆసక్తికరంగా మారుతోంది. కాకా ప్యామిలీకి కంచుకోటైన పెద్దపల్లి నియోజకవర్గంలో గత రెండుసార్లు కారు జోరు చూపింది. ఐతే ఈ సారి కారుకు బ్రేక్‌లు వేసేలా కాకా మనవడినే రంగంలోకి దింపింది హస్తం పార్టీ. అటు బీఆర్ఎస్ కూడా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను పోటీకి పెట్టగా బీజేపీ గోమాస శ్రీనివాస్‌ను బరిలోకి దింపడంతో పోరు ఆసక్తికరంగా మారింది. ఈ సారి ఎలాగైనా హస్తం జెండా ఎగరేసి పూర్వవైభవం చాటాలనే కసితో కాంగ్రెస్ పనిచేస్తుండగా, అధికార పార్టీకి దీటుగా బీఆర్ఎస్.. మరోవైపు బీజేపీ కూడా వ్యూహప్రతివ్యూహాలతో సిద్ధమవుతున్నాయి.తెలంగాణలోని పెద్దపల్లి పార్లమెంట్ సీటుదో ప్రత్యేకత.. సింగరేణి కార్మికులు ప్రభావం ఎక్కువగా ఉండే ఈ పార్లమెంట్ సెగ్మంట్‌లో గత పదేళ్లుగా బీఆర్ఎస్‌దే హవా. ఐతే పదేళ్ల క్రితం వరకు తమ కంచుకోటగా ఉన్న పెద్దపల్లిని ఈ సారి భారీ విక్టరీతో తన ఖాతాలో వేసుకోవాలని ప్రయత్నిస్తోంది కాంగ్రెస్.. మరోవైపు బీజేపీ కూడా ప్రధాని మోదీ చరిష్మాతో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తోంది. మొత్తానికి మూడు పార్టీలు తగ్గేదేలే అన్నట్లు ఎత్తులు.. పై ఎత్తులతో రాజకీయాన్ని రక్తికట్టిస్తున్నాయి. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలో విస్తరించిన ఈ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రామగుండం, పెద్దపల్లి, మంథని, మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, ధర్మపురి నియెజకవర్గాలు ఉన్నాయి. మొత్తం 15 లక్షల 94 వేల 392 ఓట్లు ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఈ ఏడు నియోజకవర్గాలను క్లీన్‌స్వీప్ చేసింది. మొత్తం ఏడు చోట్ల కలిపి 6 లక్షల 82 వేల 33 ఓట్లు సాధించి తిరుగులేని ఆధిపత్యం చెలాయించింది కాంగ్రెస్. ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీకి 3 లక్షల 36 వేల 374 ఓట్లు వచ్చాయి. గతంలో బీఆర్ఎస్ హవా కొనసాగిన పెద్దపల్లిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి రివర్స్ ఫలితాలు వచ్చాయి. ఇక ఈ సారి ఎలాగైనా గెలవాలని కలలు కంటున్న బీజేపీకి ఏడు నియోజకవర్గాల పరిధిలో కేవలం 79 వేల 418 ఓట్లు మాత్రమే వచ్చాయి.అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ ఏకపక్ష విజయాలు సాధించగా, పార్లమెంట్ ఎన్నికల నాటికి పరిస్థితుల్లో మార్పు వచ్చిందనే ఆశతో ప్రతిపక్ష పార్టీలు పోటీకి రెడీ అవుతున్నాయి. సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేత కాంగ్రెస్‌లో చేరగా.. సీనియర్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్. ఇక ఎప్పటి నుంచో ఎంపీ కావాలని కలలు కంటున్న గోమాశ శ్రీనివాస్‌ను బరిలోకి దింపింది బీజేపీ. ఈ రెండు పార్టీలకు దీటుగా ఆర్థిక బలం, రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న కాకా మనవడు గడ్డం వంశీకి టికెట్ ఇుచ్చింది కాంగ్రెస్. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ పరిశ్రమలు ఉన్నాయి. సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులే గెలుపోటములను డిసైడ్ చేస్తారు. ప్రస్తుతం పార్లమెంట్ పరిధిలో 7 నియెజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే ఉండడంతో ఆ పార్టీలో గెలుపు ధీమా ఎక్కువగా కనిపిస్తోంది. దీంతో కాంగ్రెస్ దూకుడుకు కళ్లెం వేయాలని బీఆర్ఎస్ పక్కా స్కెచ్ వేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ పెద్దపల్లిలో గెలవాలనే టార్గెట్‌తో సీనియర్ నేత కొప్పుల ఈశ్వర్‌కు టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్. ఆరుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొప్పుల.. గత ఎన్నికల్లో అనూహ్యంగా ఓడిపోయారు.సింగరేణి మాజీ కార్మికుడైన కొప్పులకు ఈ ప్రాంతంలో బంధువర్గం, స్నేహితులు, అనుచరులు ఎక్కువగా ఉన్నారు. గతంలో ఆయన ప్రాతినిధ్యం వహించిన మేడారం నియెజకవర్గంలో భాగమైన రామగుండం, ధర్మపురి నియెజకవర్గాల్లో కొప్పులకు అభిమానులు ఉన్నారు. దీనికి తోడు కోల్‌బెల్ట్ వ్యాప్తంగా కారు పార్టీ ఓటు బ్యాంక్ బలంగా ఉండటంతో గెలుపుపై ఆశలు పెట్టుకుంటోంది బీఆర్ఎస్. తనకున్న విస్తృత పరిచయాలే ఎంపీగా గెలిపిస్తాయని కొప్పుల ఈశ్వర్ కూడా నమ్మకంగా చెబుతున్నారు.

ఇక ఏడు నియెజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల బలంతో.. లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరేస్తామంటున్నారు హస్తం అభ్యర్థి గడ్డం వంశీ. బలమైన ఆర్థిక నేపథ్యం, గణమైన కుటుంబ రాజకీయ వారసత్వంతో వంశీకి టికెట్ ఖరారు చేసిన హస్తం పార్టీ అసెంబ్లీ ఎన్నికల ఊపును కొనసాగిస్తామంటోంది. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ తనయుడైన గడ్డం వంశీ తన తాత, దివంగత నేత, కాకా వెంకటస్వామి రాజకీయ వారసత్వానికి తోడుగా ఈ ప్రాంతంలో కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందనే ప్రచారం చేసుకుంటున్నారు. తన తాత, తండ్రి ఇద్దరూ ఎంపీలుగా పనిచేయడం, అప్పట్లో వారు తెచ్చిన పథకాలు, నిధులతోనే పెద్దపల్లిపై స్పష్టమైన ముద్రవేశారని, తాను ప్రచారానికి వెళితే.. నాటి సంగతులనే ప్రజలు గుర్తు చేస్తున్నారని చెబుతున్నారు వంశీ.నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతోపాటు సింగరేణిలో ఆ పార్టీ అనుబంధ యూనియన్ గుర్తింపు సంఘంగా గెలవడం కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్‌గా చెబుతున్నారు. ఇదే సమయంలో బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న గోమాస శ్రీనివాస్ చీల్చే ఓట్లు కూడా కీలకంగా మారాయి. 1993 నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన గోమాస శ్రీనివాస్.. 2009లో కాంగ్రెస్ టిక్కెట్ ఆశించి భంగపడ్డారు. అప్పట్లో టీఆర్ఎస్ పార్టీలో చేరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో 2 లక్షల 64 వేల 731 ఓట్లు సాధించారు. ఆ ఎన్నికల్లో ఓటమి తర్వాత టీఆర్ఎస్ నుంచి తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చిన గోమాస.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు టికెట్ దక్కలేదనే అసంతృప్తితో ఈ మధ్యే బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం 15 లక్షల 94 వేల 392 ఓట్లు ఉండగా? అందులో గోమాస శ్రీనివాస్ సామాజికవర్గమైన మహవీర్ నేతకాని సామాజికవర్గానికి 2 లక్షల 25 వేల 875 ఓట్లు ఉన్నాయి. ఈ ఓటు బ్యాంకు తనకు కలిసి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు గోమాస శ్రీనివాస్.మొత్తానికి ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్నా అభ్యర్థులు తమ సామాజికవర్గ ఓట్లతో పాటుగా.. ఇతర వర్గాల ఓట్లను తమకు అనుకూలంగా మార్చుకునే పనిలో పడ్డారు. ప్రస్తుతం పోటీ పడుతున్న అభ్యర్థులు నేతకాని, మాల సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో? ఇందులో మాదిగ సామాజికవర్గం ఎవరివైపు మొగ్గుచూపుతుందనేది ఆసక్తి కరంగా మారింది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇచ్చిన ఓటర్లు? ఈ సారి ఎలాంటి తీర్పు ఇస్తారో చూడాలి.

## బిజెపి తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు



### – సొంతగూటికి చేరిన మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్

దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా భారతీయ జనతా పార్టీ మదనాపురం మండలం మాజీ అధ్యక్షులు ఎస్.కృష్ణ యాదవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరకద్ర నియోజకవర్గం ఎంపీ ఎన్నికల ఇంచార్జ్ ఎగ్గని నరసింహులు కండువా కప్పి పార్టీలోకి కృష్ణ యాదవ్ మరియు శ్రీనివాస్ గౌడ్, బాలవర్ధన్ ను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ యొక్క చేరికల కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాజేందర్ రెడ్డి, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మక్తల్ అసెంబ్లీ కోకన్వీనర్ రేజింతల శ్రీనివాస్ యాదవ్, కొత్తకోట మండల అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, మండల యువమోర్చా అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ బంగారు రవి, మల్లేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ను కలిసిన మోత్కూపల్లి బాలకృష్ణ



రాజాపేట, ఏప్రిల్ 06(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, నమిల గ్రామానికి చెందిన టిఆర్ఎస్వి ఆలేరు నియోజకవర్గ సెక్రటరీ జనరల్ మోత్కుపల్లి బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతోశాలువాతో సత్కరించారు. కేసీఆర్‌ను కలువడం తనకేంతో సంతోషంగా, గర్వ0గా ఉందన్నారు.

# ఆడపిల్లల కోసం 'టీ-సేఫ్ సర్వీసెస్

హైదరాబాద్, ఏప్రిల్ 5 (న్యూస్ పల్స్): 21 వ శతాబ్దంలోనూ ఆడపిల్లలు కాస్త లేట్ అయిందంటే ఇంటికెళ్లటానికి భయపడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ట్రాఫిక్ లో చిక్కుకోవచ్చు. బస్ లేట్ అయి ఉండొచ్చు. తెలియని చోటుకి వెళ్లాల్సి వచ్చి, ఇంటికి రావటం లేట్ అవొచ్చు. నైట్ షిఫ్ట్ కి ఆఫీస్ కు వెళ్లాల్సి రావొచ్చు. అన్ని పరిస్థితులు ఒకేలా ఉండవు. లారీలు, క్యాబులు, ఆటోలే కాదు. ఎంతో చదువుకున్న వారిలా హుందాగా కనిపించి, ఆడపిల్లలను మోసం చేసేవారు ఈ సమాజంలో ఉన్నారు.ఏ సమయంలోనైనా సరే ఆడవారి భద్రత కోసం పోలీసు యంత్రాంగం రక్షణ కలిపిస్తుందని చెప్పటానికి తెలంగాణ స్టేట్ పోలీస్ 'టీ-సేఫ్ సర్వీసెస్' అనే ఒక మంచి పనిని ఇనిషియేట్ చేసారు. దానికి సంబంధించి ఒక ప్రకటన కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ యాడ్ లోని విషయమేమిటంటే.. ఒక అమ్మాయి రాత్రిపూట బస్ నుంచి బస్టాండ్ లో దిగుతుంది. ఆ సమయంలో అందుబాటులో ఒక్క వెహికిల్ కూడా కనిపించదు. బస్టాండ్ లో కుర్చీలో కూర్చొని, మంచి ఆహార్యంతో, చదువుకున్న వ్యక్తిలా ఉన్న ఒక పెద్దావిడ కనపడుతుంది. ఈ అమ్మాయిని చూసి, 'ఎక్కడికి వెళ్తున్నావ్ బేటా' అని పలకరిస్తుంది. అపుడు ఆ అమ్మాయి 'విద్యానగర్ ఆంటీ' అని బదులిస్తుంది. అపుడు ఆ పెద్దావిడ నేనూ అక్కడికే వెళ్లాలి. నా కార్ పికప్ చేసుకోవటానికి వస్తుంది. అభ్యంతరం లేకపోతే నువ్వా నాతో రావొచ్చు ' అని అంటుంది. ఆ అమ్మాయి మర్యాదగా




తిరస్కరిస్తుంది. పెద్దావిడ వెళ్ళిపోబోతూ ' లిఫ్ట్ వద్దనుకుంటున్నావా లేట్ అయింది కదా' అంటూ మళ్లీ అడుగుతుంది. వేరే దారి కూడా కనపడక పోవటంతో ఆ అమ్మాయి ' రెండు నిమిషాలు టైం ఇస్తారా వాష్ రూం కి వెళ్లొస్తాను ' అని అటు వైపుకి వెళ్లి తన ఫోన్ తీసి 100 కి డయల్ చేస్తుంది. ఎమర్జెన్సీ అయితే 1 నొక్కమని, టీ-సేఫ్ సర్వీసెస్ కోసం 8 నొక్కమని కంప్యూటర్ వాయిస్ వినిపిస్తుంది. 100 కి డయల్ చేసి, టీ-సర్వీసెస్ ఆప్షన్ ఎంచుకోవటం వల్ల మీ రక్షణ బాధ్యత అంతా పోలీసులే చూసుకుంటారు అని ఈ యాడ్ సారాంశం.'డయల్ 100' కి ఫోన్ చేసి టీ-సర్వీసీస్ కోసం 8 నొక్కిన తర్వాత, మీరు వెళ్తున్న లొకేషన్ పోలీసులు ట్రాక్ చేస్తారు. మీరు మీ సేఫ్టీని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండటానికి ఒక సీక్రెట్ పాస్ వర్డ్ క్రియేట్ చేసుకోవాలి. కొద్దిసేపటికి మళ్ళీ కాల్ చేసి, మీరు సేఫ్ గా ఉన్నట్లైతే ఆ సేఫ్టీ పాస్ వర్డ్ నంబర్ నొక్కమని కంప్యూటర్ అడుగుతుంది. ఏదైనా జరిగి మీరు రెస్పాండ్ అవకపోతే, పోలీసులు క్షణాల్లో ఆ లొకేషన్ కు వచ్చి కాపాడుతారు. ఏమవుతుందిలే అని అన్నిసార్లు తీసిపారేయలేం. ఆడపిల్లలు బయటకు వెళ్లినపుడు సేఫ్టీకి ప్రయారిటీ ఇవ్వాలి. లేట్ అయి వాహనాలు, క్యాబ్ లు కూడా అందుబాటులో లేని నిర్మానుష్య ప్రాంతంలో చిక్కుకుపోయే సందర్భాలు దురదృష్టవశాత్తు ఎదురైతే ధైర్యంగా ఈ చిన్న సేఫ్టీ టెక్నిక్ పాటిస్తే సురక్షితంగా ఇల్లు చేరుకోవచ్చు. మహిళా రక్షణ కోసం ఇంత మంచి సర్వీస్ తీసుకొచ్చిన తెలంగాణ పోలీసులకు సెల్యూట్!

# ‘శివమ్ మీడియా’నుండి టీజర్ అండ్ సాంగ్ లాంచ్

సీనియర్ జర్నలిస్ట్ శివ మల్లాల నూతనంగా స్థాపించిన ‘శివమ్ మీడియా’ గురించి అందరికి తెలిసిందే. ఈరోజు నిర్మాణ సంస్థ నుండి టీజర్ అండ్ సాంగ్ లాంచ్ చేశారు.

ప్రసాద్ లాబ్స్ వేదికగా జరిగిన ఈ ఈవెంట్ లో..

డైరక్టర్ వాలి మోహన్ దాస్ మాట్లాడుతూ: తనకి తెలుగు అంటే చాలా ఇష్టం. ఇలాంటి ఒక ష్ట్రవజీతీబిటబీశ్రీ టతిశ్రీఎ, చేసినందుకు నాకు చాలా హ్యాపీ గా ఉంది. అందరూ చాలా బాగా చేశారు. సత్య సినిమా నాకు చాలా స్పెషల్ ఎందుకంటే ఇది నా మొదటి సినిమా, మొదటి హీరో, మొదటి హీరోయిన్, మొదటి ప్రొడ్యూసర్.. నా అనుభవం నుండి తీసిన కథ ఇది అని చెప్పారు..

తెలుగులో సత్య సినిమాకి మాటలు అందిచిన ఐ.ఔ విజయ్ కుమార్ మాట్లాడుతూ: సత్య ఒక సినిమాలాగా ఉండదు ప్రతీది కూడా చాలా లైవ్ గా ఉంటుంది.. ఎన్నో ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్నాయి, ఒకరు ఇద్దరు తప్ప అందరూ ఈ సినిమాలో కొత్తవారే, మొదటి సారి డైరక్టర్ అయినప్పటికీ వాలి మోహన్ దాస్ చాలా బాగా డైరెక్ట్ చేశారు. ఈ సినీమా చుస్తున్నత సేపు ఏదో సినిమా చూసాం అని అనిపించదు, శివ జర్నీ మీరు అందరూ చూస్తారు.. పైగ స్టూడెంట్స్ అందరూ ఆలోచిస్తారు. ప్రొడ్యూసర్ శివ మల్లాల గారు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు, నన్ను నమ్మినందుకు రుణ పడి ఉంటాను..



నిర్మాత ఐ బాబు రెడ్డి మాట్లాడుతూ: శివ నిర్మాతగా మొదటి సినిమానే సత్య లాంటి పేరుతో మొదలు పెట్టారు, పెద్ద పెద్ద విజయాలు అందుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని చెప్పారు,

నిర్మాత సతీష్ మాట్లాడుతూ: తెలుగువాడిని అయిన నేను చెన్నైలో స్థిరపడ్డాను.. శివకి సినీమా చూపించాను.. వెంటనే ‘అన్న ఈ సినీమా నేను తెలుగులో రిలీజ్ చేస్తాను’ అని చెప్పారు, నిజానికి ఇలా నాతో చాలా మంది అన్నారు శివ కూడా అలానే అనుకున్నాను కాని సినిమా రిలీజ్ అప్పుడు వచ్చి స్టేజి మీద ఈ సినిమాని తెలుగులో మేము రిలీజ్ చేస్తున్నాం అన్నారు, అప్పుడు శివ సీరియస్ గానే అన్నాడని అర్ధమైంది.. ఆ తరవాత ఇదిగోండి ఈరోజు ఇలా ఉన్నాం.. హమరేష్ “విక్రమ్: హరోగా చేసిన “నాన్న” మూవీ లవ్ చైల్డ్ ఆర్టిస్ట్ గా, లోకేష్ కనగరాజ్ నగరంలో, ప్రియదర్శి గారు దర్శకత్వంలో సినిమాలు చేశాడు. అప్పుడు హమరేష్ లో ఉన్న జూజీబబతినీని నాకు అర్ధం కాలేదు, పోను పోను తను పెట్టె ఎఫర్ట్ అర్ధమై, గోపురం ప్రొడక్షన్స్ లో రంగోలి పేరుతో ఈ సినిమాని స్టార్ట్ చేశాం, పెద్ద సక్సెస్ అయ్యింది.. అందుకే అందరం సపోర్ట్ చేస్తున్నాం.. తెలుగు ఇండస్ట్రీ చాలా మందిని ఆదరించింది, అలాగే అమారేష్ నీ కూడా ఆదరిస్తుంది అనుకుంటున్నాను..

ప్రార్ధన సందీప్ మాట్లాడుతూ – రంగోలి తమిళ్ లో చాలా పెద్ద హిట్ అయ్యింది అండి.. ఇప్పుడు తెలుగు లో మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటూన్నాను అని చెప్పారు

# శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ‘దేవర’

హైదరాబాద్, ఏప్రిల్ 5, (న్యూస్ పల్స్): మ్యాన్ ఆఫ్ మాసెస్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘దేవర’. కొరటాల శివ దర్శకత్వంతో యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ తెరకెక్కుతోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి రోజుకో అప్‌డేట్ బయటకు వస్తుంది మరింత బజ్ క్రియేట్ చేస్తున్నాయి. పాన్ ఇండియాగా రూపొందుతున్న ఈ సినిమా రెండు భాగాలుగా రానున్న సంగతి తెలిసిందే. అయితే ఇందులో ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నట్టు గట్టి ప్రచారం జరుగుతుంది. దీనిపై ఆఫిషియల్ అనౌన్స్‌మెంట్ లేదు కానీ, బయటకు వస్తున్న అప్‌డేట్స్ దీనికి మరింత బలాన్ని ఇస్తున్నాయి.అంతేకాదు దేవర టీం నుంచి కూడా ఇన్‌డైరెక్ట్ హింట్స్ వస్తున్నాయి. ఇక కొరటాల మాత్రం మూవీ షూటింగ్‌ను త్వరగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. రీసెంట్‌గా గోవా షెడ్యూల్ పూర్తి చేసుకున్న ‘దేవర’.. ఈ షెడ్యూల్లో జాన్వీ, ఎన్టీఆర్‌లపై ఓ సాంగ్, యాక్షన్ సీక్వెన్స్ రూపొందించినట్టు సమాచారం. అయితే ఈ సినిమా రిలీజ్‌కు ఇంకా చాలా టైం ఉంది. కానీ కొరటాల మాత్రం చకచక షూటింగ్‌ను పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌కు సంబంధించి క్రూషియల్ షెడ్యూల్ దాదాపుగా పూర్తయినట్టుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు దీనికి సంబంధించిన ఓ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. దేవర పార్ట్ 1 షూటింగ్ సంబంధించిన షూటింగ్, టాకీ పార్ట్ మొత్తం ఈ ఏప్రిల్‌లో పూర్తి అవుతాయని సినీ సర్కిల్లో వినిపిస్తున్న టాక్.అంతేకాదు డబ్బింగ్ వర్క్ కూడా పూర్తి చేసుకోనుందట. ఇంకా పార్ట్ 1కి సంబంధించి మూడు పాటలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇవి కూడా జులైలో పూర్తి చేస్తారట. ఆ తర్వాత వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేసి అక్టోబర్ 10 వరకు దేవరను సిద్ధం చేసేందుకు కొరటాల, మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం అయితే ఎన్టీఆర్ విరామం తీసుకున్నట్టు సమాచారం. ఈ లేటెస్ట్




షెడ్యూల్లో సైఫ్ అలీ ఖాన్‌తో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. కాగా ‘జనతా గ్యారేజ్’ సినిమా తర్వాత ఎన్టీఆర్–కొరటాల శివ కాంబినేషన్ లో వస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకులలో భారీగా అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఈ సినిమా నుంచి విడుదల ప్రచార పోస్టర్స్, ఫస్ట్‌లుక్, టిజర్ మూవీ మరింత బజ్ క్రియేట్ చేస్తున్నాయి.ఇక ఇటీవల విడుదలైన ఈ మూవీలోని ఎన్టీఆర్ లుక్ ఫ్యాన్స్‌ని బాగా ఆకట్టుకుంది. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడిగా బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ నటిస్తుంది. ఈ చిత్రంలోనే ఆమె టాలీవుడ్‌కు పరిచయం కాబోతుంది. ఇక ఇందులో ప్రకాశ్ రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ వంటి స్టార్స్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్‌పై మిక్కిలినేని సుధాకర్, హరిక్రష్ణ కే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుద్ సింగీతం అందిస్తుండగా.. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు.

# ఈ నెల 7న చెన్నైలో ఘనంగా శ్రీ కళాసుధ తెలుగు

## అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ ఉగాది పురస్కారాలు



ఏటా ఉగాది పురస్కారాలు అందిస్తూ చెన్నైలో తెలుగు వారి కీర్తిని చాటుతున్న శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఈ ఏడాది సిల్వర్ జుబ్లీ ఉగాది పురస్కారాలు అందించబోతోంది. ఈ సంస్థ స్థాపించి పాతికేళ్ల అవుతుంది. ఈ నెల 7వ తేదీన చెన్నైలోని మ్యూజిక్ అకాడెమిలో సిల్వర్ జుబ్లీ ఉగాది పురస్కారాల కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమ వివరాలు హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ వివరించారు.

శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు బేతిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. చెన్నై మహానగరంలో తెలుగు వారి ఘన కీర్తిని చాటుతూ పాతిక సంవత్సరాలుగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాలు అందిస్తున్నాం. 1998, నవంబర్ 21వ తేదీన ఈ అవార్డ్స్ ప్రారంభించాం. శ్రీ కళా సుధ తెలుగు అసోసియేషన్ స్థాపించి ఇరవై ఐదేళ్లు పూర్తయింది. ఉగాదికి రెండు రోజుల ముందే ఈ నెల 7వ తేదీన సాయంత్రం 5 గంటల నుంచి చెన్నై మ్యూజిక్ అకాడెమిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. ఈ సందర్భంగా సావనీర్ రిలీజ్ చేయబోతున్నాం. క్రోధి నామ సంవత్సరం ఉగాది రోజున మహిళా రత్న పురస్కారం, ఒక నటి, దర్శకుడికి బాపు రమణ పేరు మీద బాపుబొమ్మ అవార్డ్ ఇస్తున్నాం. అలాగే నిర్మాత ఆదిత్య రామ్ గారికి విశిష్ట ఉగాది పురస్కారం, రవి ప్రసాద్ యూనిట్ అధినేత చంగయ్య గారికి లైఫ్ టైమ్ అఛీవ్ మెంట్ అవార్డ్ ఇవ్వబోతున్నాం. జనవరి నుంచి డిసెంబర్ వరకు రిలీజైన తెలుగు సినిమాల్లో మన తెలుగుదనం ఉట్టిపడేలా ఉన్న చిత్రాలకు పురస్కారాలు ఇస్తాం. ఈ కార్యక్రమానికి తెలంగాణ నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు అతిథిగా పాల్గొంటారు. సభాధ్యక్షుడిగా మండలి బుద్ధ ప్రసాద్ గారు వ్యవహరిస్తారు. అన్నారు.

కమిటీ మెంబర్ పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ.. శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ లో నేను కమిటీ మెంబర్ గా పదేళ్లుగా కొనసాగుతున్నాను. ప్రతి ఏడాది ఉగాదికి ముందు వచ్చే ఆదివారం రోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటాం. ఇలా పాతికేళ్లుగా ఈ ఉగాది పురస్కారాలు ఇస్తున్న శ్రీనివాస్ గారు, ఇతర కమిటీ మెంబర్స్ కు అభినందనలు. చెన్నైలోని మ్యూజిక్ అకాడెమిలో ఈ పురస్కారాల కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఆ వేదిక మీద అవార్డ్ అందుకోవడం గొప్ప గౌరవంగా భావిస్తుంటారు. శ్రీనివాస్ గారు ఏడాది అంతా చెన్నైలోని ప్రసాద్ ల్యాబ్స్ లో తెలుగు సినిమాలను అక్కడ ఉన్న తెలుగు వారికీ చూపిస్తూ వాటిలో బాగున్న వాటిని అవార్డ్స్ కోసం సెలెక్ట్ చేస్తుంటారు. ఈ సారి ఇరవై ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చిన ప్రతి కుటుంబానికి సిల్వర్ కాయిన్ రిటన్ గిఫ్టుగా ఇస్తున్నారు. ప్రసన్నకుమార్ గారు ఈ కార్యక్రమంలో భాగమవడం సంతోషంగా ఉంది. మీరంతా కళాసుధ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకుంటున్నా అన్నారు.

కమిటీ మెంబర్ సౌజన్య మాట్లాడుతూ.. శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ చెన్నై సిల్వర్ జుబ్లీ ఉగాది పురస్కారాల కార్యక్రమానికి తెలంగాణ నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, మండలి బుద్ధ ప్రసాద్ గారు, గానకోకిల సుశీల గారు, ఎస్ బీఐ చెన్నై సర్కిల్ జీఎం ఎంవీఆర్ మురళీకృష్ణ గారు, తానా ఫౌండేషన్ ఛైర్మన్ శశికాంత్ గారు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ గారు, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హాజరవుతారు అన్నారు.

కమిటీ మెంబర్ హేమంత్ మాట్లాడుతూ.. శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ వారు ఇరవై ఐదేళ్లుగా ఉగాది పురస్కారాలు అందించడం గొప్ప విషయం. శ్రీనివాస్ గారి పట్టుదల వల్లే ఇంతమంచి కార్యక్రమం కొనసాగుతోంది. మాకు సపోర్ట్ చేస్తున్న ప్రసన్నకుమార్ గారికి, పర్వతనేని రాంబాబు, కేశవ గార్లకు థ్యాంక్స్. ఇటీవల చెన్నైలో తెలుగు వారి కార్యక్రమాలు తగ్గిపోయాయి. కళాసుధ వారు మాత్రం క్రమం తప్పకుండా ఉగాది పురస్కారాలు అందిస్తూ వస్తున్నారు. మీరంతా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆశిస్తున్నాం అన్నారు.

నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. ఒకప్పుడు మద్రాసు రాష్ట్రంలోనే మన తెలుగు వాళ్లంతా కలిసి ఉండేవాళ్ళం. పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా విడిపోయింది. అయినా మనకు సాంస్కృతిక రాజధాని మద్రాస్ అనే అనుకోవాలి. కలకత్తాలో సినిమా పుట్టినా అక్కడి నుంచి ముంబై, షోలాపూర్ నుంచి మద్రాసు చేరింది. మద్రాసులో తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ, ఒరియా సినిమాలు కూడా రూపొందేవి. అలాంటి మద్రాసు నగరంలోని మ్యూజిక్ అకాడెమిలో పాతికేళ్లుగా కళాసుధ అవార్డ్స్ నిర్వహించడం గొప్ప విషయం. ఈ సంస్థ మన సినిమాలకు ఉగాది పురస్కారాలు ఇస్తూ ఎంతో ప్రోత్సాహం అందిస్తోంది. ఉత్తమ నిర్మతా మైత్రీ మూవీ మేకర్స్, ఉత్తమ సంచలనాత్మక సినిమా భగవంత్ కేసరి, ఉత్తమ జ్యూరీ అవార్డ్ రుద్రంగి, ఉత్తమ నటుడు ధనుష్ (సార్ సినిమాకు), భగవంత్ కేసరికి ఉత్తమ నటిగా శ్రీలీల, భగవంత్ కేసరికి ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడికి ఉగాది పురస్కారాలు ఇవ్వబోతున్నారు. పాతికేళ్లుగా ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు కళాసుధ వారికి అభినందనలు. వందేళ్లు ఇలాగే ఉగాది పురస్కారాలు ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

# నేషనల్ క్రష్ రశ్మిక మందన్నకు బర్త్ డే విశెస్ చెబుతూ “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా “ది గర్ల్ ఫ్రెండ్”. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఇవాళ రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా నుంచి విశెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రశ్మిక సింపుల్ మేకోవర్ లో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. “ది గర్ల్ ఫ్రెండ్” లో ఆమె కాలేజ్ స్టూడెంట్ గా నటిస్తున్నట్లు పోస్టర్ ద్వారా తెలుస్తోంది. వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రంగా తెరకెక్కుతున్న “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ఇప్పటికి 60 శాతం షూటింగ్ పూర్తయింది.నటీనటులు – రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు

# “ఫ్యామిలీ స్టార్”



సెన్సార్ నుంచి క్లీన్ యు సర్టిఫికెట్ పొందిన విజయ్ దేవరకొండ “ఫ్యామిలీ స్టార్”, 2 గంటల 30 నిమిషాల నిడివితో అలరించనున్న హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటించిన “ఫ్యామిలీ స్టార్” సినిమా మరికొద్ది గంటల్లో వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమాకు సెన్సార్ నుంచి క్లీన్ యు సర్టిఫికెట్ దక్కింది. 2 గంటల 30 నిమిషాల నిడివితో సకుటుంబంగా ప్రేక్షకులంతా కలిసి చూసేలా ఫ్యామిలీ స్టార్ సినిమా ఉండబోతోంది. ఈ సినిమా ఘన విజయం సాధిస్తుందనే పాజిటివ్ వైబ్స్ అంతటా కనిపిస్తున్నాయి. ఫ్యామిలీ స్టార్ సినిమా కోసం అన్ని వర్గాల ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

”ఫ్యామిలీ స్టార్” సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. హోల్ సమ్ ఎంటర్ టైనర్ గా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందించారు. విజయ్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమా రేపు ఘనంగా తెలుగు, తమిళ భాషల్లో విడుదలవుతోంది.

నటీనటులు: విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ తదితరులు

# హీరోయిన్‌గా రెడీ అంటోన్న బ్రహ్మోత్సవం నటి.. ట్రెండింగ్‌లో స్టిల్స్



బాలనటిగా బ్రహ్మోత్సవం సినిమాలో మహేశ్ బాబు కజిన్‌గా సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది అవంతిక వందనపు. ఈ భామ మెల్లమెల్లగా హీరోయిన్‌గా మారేందుకు రెడీ అవుతుందని..

తాజా ఫొటోలు చెప్పకనే చెబుతున్నాయి. 19 ఏండ్ల ఈ చిన్నది తాజాగా వైబ్రాంట్ ఆరేంజ్ కార్టూన్ కామిసోల్,స్వెటర్, స్కర్ట్ డ్రెస్‌లో ఓ రాయిపై కూర్చొని ఫొటోలకు ఫోజులిచ్చింది.

కాటుక కనులతో కర్లీ హెయిర్‌లో క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కట్టిపడేస్తుంది. అవంతిక ఇటీవలే %వీఝఱ +ఱతీశ్రీం% మూవీలో మెరిసింది. అవంతిక తాజా ఫొటోలు చూస్తుంటే ఈ భామ సరికొత్త టాలెంట్‌తో రానున్న రోజుల్లో ప్రేక్షకులను కట్టిపడేయడం గ్యారంటీ అని అర్థమవుతుందంటున్నారు సినీ జనాలు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**